CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 34 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 11 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 34 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 11 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# 2047 నాటికి ఏపీ నంబర్ 1 రాష్ట్రం అవుతుంది

## నెల్లూరులో విశ్వసముద్ర గ్రూప్ ప్రాజెక్టులు ప్రారంభించిన సీఎం






- రాష్ట్ర ప్రగతికి ఇవే కీలకం నెల్లూరు జిల్లా పర్యటనలో సీఎం చంద్రబాబు
- పోర్టులు, ఎయిర్‌పోర్టులతో జిల్లాకు మహర్దశ అన్న చంద్రబాబు
- పర్యావరణ హిత ఇథనాల్ ప్లాంట్, గో సంరక్షణకు ప్రశంసలు
- త్వరలో దగదర్తి విమానాశ్రయం, బీపీసీఎల్ రిఫైనరీ

**పెన్ పవర్ డెస్క్:**పోర్టులు, విమానాశ్రయాల ఏర్పాటుతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని, ఈ ప్రగతిలో నెల్లూరు జిల్లా కీలక పాత్ర పోషించనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆర్థిక ప్రగతితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం నెల్లూరు జిల్లా, వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో విశ్వసముద్ర గ్రూప్ చేపట్టిన పలు ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఇథనాల్ ప్లాంట్, నంద గోకులం లైఫ్ స్కూల్, సేవ్ ద బుల్, పవర్ ఆఫ్ బుల్ ప్రాజెక్టులను సీఎం ప్రారంభించి... పరిశీలించారు. నంద గోకులం లైఫ్ స్కూల్ విద్యార్థులతో చంద్రబాబు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."నెల్లూరు జిల్లాలో ఇప్పుడు పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు.. కీలక పరిశ్రమలు వచ్చాయి. కృష్ణపట్నం, రామాయపట్నం, దుగరాజపట్నం పోర్టులు జిల్లా అభివృద్ధికి కీలకంగా మారతాయి. దగదర్తి విమానాశ్రయం త్వరలోనే వస్తుంది. బీపీసీఎల్ గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ, క్రిబ్ కో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ కూడా రాబోతున్నాయి. రాష్ట్ర ప్రగతిలో.. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో నెల్లూరు జిల్లా కీలక పాత్ర పోషిస్తోంది. ఇదే సమయంలో జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం లేదు. సోమశిల, కండలేరు లాంటి మంచి ప్రాజెక్టులు నెల్లూరు జిల్లాలో ఉన్నాయి. 150 టీఎంసీల నీళ్లు ఈ రెండు ప్రాజెక్టుల్లో ఉంటాయి. భవిష్యత్తులో నీటి కొరత లేకుండా ఈ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఉంచుతాం" అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలి... పర్యావరణం బాగుండాలి**

"ఏ ప్రాజెక్టులు చేపట్టినా... రాష్ట్రానికి ఆర్థికంగా ఉపయోగపడడంతోపాటు... పర్యావరణ హితంగా ఉండాలి. ఈ దిశగానే విశ్వసముద్ర మూడు ప్రాజెక్టులు చేపట్టింది. 24 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్ రోజుకు 200 కిలోలీటర్ల ఇథనాల్ ఉత్పత్తి చేస్తోంది.

వివరాలు 2లో..

# బిడ్డా.. ఆఫ్ఘన్ల ధైర్యాన్ని పరీక్షించొద్దు

## భారత్ గడ్డ నుంచి పాక్‌కు తాలిబన్ మంత్రి వార్నింగ్

- భారత గడ్డపై నుంచి పాకిస్థాన్ కు ఆఫ్ఘనిస్థాన్ వార్నింగ్... ఇండియాపై ప్రశంసలు
- ఆఫ్ఘనిస్థాన్‌లో ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టామన్న తాలిబన్లు
- తమ బాటలోనే నడవాలంటూ పాకిస్థాన్‌కు ఆఫ్ఘన్ మంత్రి హితవు
- తమ ధైర్యాన్ని పరీక్షించవద్దంటూ పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక



**పెన్ పవర్ డెస్క్:**భారత పర్యటనకు వచ్చిన ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ, పొరుగు దేశం

వివరాలు 2లో..



# విశాఖ ఇక మినీ ముంబై...

## ఏపీ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

- రూ. 1.17 లక్షల కోట్ల భారీ పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం!
- విశాఖను ముంబై తరహాలో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయం
- గూగుల్, టీసీఎస్ వంటి సంస్థల రాకతో మారనున్న విశాఖ స్వరూపం
- అమరావతిలో రూ. 212 కోట్లతో రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు
- పెట్టుబడులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ఉద్యోగుల డీఏ, భూ కేటాయింపుల అంశాలపై కూడా కేబినెట్‌లో చర్చ

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, అభివృద్ధి ప్రస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రాష్ట్రానికి రూ. 1.17 లక్షల కోట్ల విలువైన భారీ పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసినట్టు తెలుస్తోంది. ఈ నిర్ణయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతాన్ని ఇవ్వడంతో పాటు, వేలాది ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం చేస్తుందని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయాలు పారిశ్రామిక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెడతాయని భావిస్తున్నారు.

**విశాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక**

ఈ కేబినెట్ సమావేశంలో విశాఖపట్నం

వివరాలు 2లో..

# ఎస్ఐపై మాజీ మంత్రి పేర్ని నాని ఫైర్...

## మచిలీపట్నంలో ఉద్రిక్తత

- వైసీపీ నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్నను అరెస్ట్ చేసిన పోలీసులు
- మాట్లాడదామని పిలిపించి అరెస్ట్ చేశారంటూ నాని మండిపాటు
- మెడికల్ కాలేజ్ ధర్నా కేసులో కార్యకర్తలను వేధిస్తున్నారని ఆరోపణ
- సుబ్బన్న అరెస్ట్‌పై పోలీసులను గట్టిగా నిలదీసిన మాజీ మంత్రి



**పెన్ పవర్ డెస్క్:**ఓ వైసీపీ నేత అరెస్టు వ్యవహారం మచిలీ పట్నంలో రాజకీయ దుమారం రేపింది. తమ పార్టీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని వేది,స్తున్నారంటూ మాజీ మంత్రి పేర్ని నాని స్థానిక ఎస్ఐపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనతో

వివరాలు 2లో..

# పిల్లలను దీపావళి పండుగ జరుపుకోనివ్వండి: సుప్రీంకోర్టుకు ఢిల్లీ-ఎన్సీఆర్ రాష్ట్రాలు

- పర్యావరణహితమైన బాణసంచాతో వారిని పండుగ జరుపుకోనివ్వాలని విజ్ఞప్తి
- రాత్రి 8 నుంచి 10 గంటల వరకు బాణసంచా కాల్చడానికి అనుమతివ్వాలని విజ్ఞప్తి
- సుప్రీంకోర్టును కోరిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**కాలుష్య రహిత బాణసంచాతో పిల్లలు దీపావళి పండుగ జరుపుకోవడానికి అనుమతించాలని పలు రాష్ట్రాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. పిల్లలు దీపావళి రోజున బాణసంచా కాల్చడానికి



# ఏపీ ఎఫ్ డి సి జామాయిల్ దందా విస్తరణ







**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,అక్టోబర్ 10** ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ ఏలూరు డివిజన్ జంగారెడ్డిగూడెం సర్కిల్ జీలుగుమిల్లి ప్లాంటేషన్ పరిధిలో లో జామాయిల్ దందా విస్తరణ ఎక్కువగా కనిపిస్తోంది. ఏ ప్లాంటేషన్లో చూసిన గాని జామాయిల్ బాదులు నరికి వేసుకొని పోయి మో డులు దర్శనమిస్తున్నాయి. బాజులు తీసుకుపోయి నరికి వేసుకొని పై చివరలు వదిలివేసి వెళుతున్నారు. 2009 ,2013 బీట్ –2 జామాయిల్ ప్లాంటేషన్లో ఎక్కువగా అక్రమ రవాణా సాగుతోంది. పొగాకు సీజన్ కావడంతో నూతన బేరన్లు కట్టుకునే వారికి జామాయిల్ బా జులు ఎంతో ముఖ్యం. ఇదే అదునుగా భావించి కొంతమంది అక్రమార్కులు నిత్యం అక్రమ బాజులు కలపను తరలించకపోతున్నారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యులు కొప్పుల నాగరాజు, జీలుగుమిల్లి మండలం పి అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీను మాట్లాడుతూ జీలుగుమిల్లి ప్లాంటేషన్లలో జామాయిల్ అక్రమ రవాణా అవుతుంటే అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. జామాయిల్ అక్రమ తరలింపు పై సంబంధిత శాఖ అధికారుల పైన విచారణ చేసి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జంగారెడ్డిగూడెం రేంజ్ అధికారి ఎం వసంతకుమారిని వివరణ కోరగా జామాయిల్ అక్రమ రవాణాపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# డొనాల్డ్ ట్రంప్‌కి దక్కని నోబెల్ శాంతి బహుమతి

- ట్రంప్‌కు దక్కని నోబెల్ శాంతి బహుమతి... నోబెల్ కమిటీ ఏం చెప్పిందంటే..!
- వెనిజులా ప్రజాస్వామ్య ఉద్యమకారిణి మరియా కొరినా మచాడోకు పురస్కారం
- యుద్ధాలు ఆపానంటూ ట్రంప్ చేసిన ప్రచారానికి దక్కని గుర్తింపు
- ప్రచారాలు కాదు, చిత్తశుద్ధే ముఖ్యమన్న నోబెల్ కమిటీ

వివరాలు 2లో..



# టెక్ ప్రపంచంలోకి రిషి సునాక్... మైక్రోసాఫ్ట్ సలహాదారుగా నియామకం

- మైక్రోసాఫ్ట్ తో పాటు ఏఐ స్టార్టప్ ఆంత్రోపిక్‌లోనూ చేరిన రిషి సునాక్
- రెండు కంపెనీల్లోనూ సీనియర్ సలహాదారుగా నియామకం
- ఈ పదవుల ద్వారా వచ్చే ఆదాయం మొత్తం ఛారిటీకేనని ప్రకటన
- ప్రపంచ వ్యూహాలు, ఆర్థిక అంశాలపై సలహాలు అందించనున్న సునాక్
- రెండేళ్లపాటు బ్రిటన్ ప్రభుత్వాన్ని లాబీయింగ్ చేయకుండా ఆంక్షలు
- ప్రస్తుతం బ్రిటన్ పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగుతున్న మాజీ ప్రధాని

**పెన్ పవర్ డెస్క్:** బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సు నాక్ తన రాజకీయ జీవితం తర్వాత కార్పొరేట్ ప్రపం చంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. ఆయన అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) స్టార్టప్ ఆంత్రోపిక్‌లలో



వివరాలు 2లో..

# ఆరోగ్యశ్రీపై కుట్ర జరుగుతోంది...

## పాత విధానంలోనే కొనసాగించాలి



- ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం యత్నిస్తోందన్న షర్మిల
- ప్రైవేట్ బీమా ముసుగులో పథకాన్ని నీరుగార్చుతున్నారని విమర్శలు
- నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.2700 కోట్ల బకాయిలు చెల్లించాలని డిమాండ్

వివరాలు 2లో..




## వైసీపికి కొత్త వ్యూహకర్తలు

2024 ఎన్నికల్లో ఎదురైన పరాజయం తర్వాత, జగన్ ఇప్పుడు పూర్తిగా కొత్త దిశలో ఆలోచిస్తూ, పార్టీ పునరుద్ధరణకు చర్యలు ప్రారంభించారు. గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ, ప్రజల మధ్య తిరిగివిశ్వాసం పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ దిశగా ఆయన కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది.తాజా సమాచారం ప్రకారం, జగన్ తన పార్టీకి కొత్త వ్యూహకర్తనునియమించే నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఐ-ప్యాక్ బృందంలో ప్రశాంత్ కిశోర్ తో కలిసి పనిచేసిన ఒక అనుభవజ్ఞుడు ఇప్పుడు వైఎస్ఆర్‌సీపీకి కన్సల్టెంట్‌గా బాధ్యతలు స్వీకరించబోతున్నాడు. ఈ ఒప్పందం2029 ఎన్నికల వరకు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. 2019లో ప్రశాంత్ కిశోర్ సూచనలతో భారీ విజయం సాధించిన జగన్, ఇప్పుడు అదే అనుభవాన్ని మరో వ్యూహకర్త ద్వారా వినియోగించుకోవాలనిభావిస్తున్నారు.జగన్ దృష్టి ఇప్పుడు పూర్తిగా పార్టీ కేడర్ బలోపేతంపైనే ఉంది. క్షేత్ర స్థాయిలో కార్యకర్తలతో ప్రత్యక్షంగా కలుసుకోవడం, నాయకుల మధ్య సమన్వయం పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యంఇస్తున్నారు. ఈ కొత్త వ్యూహం కింద, ఆయన త్వరలో ప్రజల్లోకి వెళ్లే ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలముందు ఎండగట్టే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని పార్టీవర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పీపీపీవిధానంలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలనే నిర్ణయంపై జగన్ ఇప్పటికే తీవ్ర విమర్శలు చేశారు.ఇదే సమయంలో అధికార

కూటమి కూడా తన వ్యూహాలను మరింత బలంగా మలుచుకుంటోంది. ప్రశాంత్ కిశోర్, రాబిన్ శర్మ వంటి వ్యూహకర్తలు టీడీపీ%-%జనసేన%-%బీజేపీ కూటమికి మార్గనిర్దేశం చేస్తున్నట్లు సమాచారం. దీంతో జగన్ కొత్తవ్యూహకర్త, కూటమి వ్యూహకర్తల మధ్య ఆలోచనా పోరు ఆసక్తికరంగా మారనుంది.ఈ చర్యలన్నీ 2029 సార్వత్రిక ఎన్నికల దిశగా జగన్ తీసుకుంటున్న సన్నాహక క్రమంలో భాగంగా కనిపిస్తున్నాయి. పార్టీ పునరుత్థానం కోసం తీసుకుంటున్న ఈ వ్యూహాత్మక అడుగులు విజయవంతమైతే, రాష్ట్ర రాజకీయ సమీకరణాల్లో పెద్ద మార్పులు చోటుచేసుకోవచ్చు. ప్రజల్లో తిరిగి పట్టు సాధించడం, వైఎస్ఆర్‌సీపీకి నూతన ఉత్సాహాన్నినింపడం జగన్ ప్రధాన లక్ష్యం. రాబోయే నెలల్లో ఆయన నిర్ణయాలు, కొత్త వ్యూహకర్త సూచనలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చలకు దారి తీసే అవకాశం ఉంది.మరో వైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఐప్యాక్‌సేవలందిస్తోంది. రుషిరాజ్ సింగ్ నేతృత్వంలోని ఈ బృందం వైసీపీకి ఎన్నికల వ్యూహాన్ని.. రాజకీయ సలహాలను అందిస్తూ వచ్చింది. అయితే 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణంగా ఓడిపోయింది. దానివెనుక ఐప్యాక్ టీం ఫెయిల్యూర్ ఉన్నట్లు సొంత పార్టీ నేతలే ఆరోపణలు చేశారు. దీంతో జగన్మోహన్ రెడ్డి ఐప్యాక్ టీం కు గుడ్ బై చెబుతారని ప్రచారం నడిచింది. కానీ ఇప్పటికీ ఐ ప్యాక్ టీం సేవలే కొనసాగిస్తూవస్తున్నారు. అయితే తాజాగా మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఐప్యాక్ బృందం నాయకత్వం మారనున్నట్లు ప్రచారం సాగుతోంది. రిషి రాజ్ సింగ్ స్థానంలో ప్రశాంత్ కిషోర్ ప్రధాన సన్నిహితుడు రానున్నట్లు టాక్‌నడుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో ప్రశాంత్ కిషోర్ కు విడదీయరాని బంధం. 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు ముంగిట వరకు వచ్చి ఆగిపోయింది. 67 సీట్లతో సరిపెట్టుకుంది. ఈ తరుణంలోజగన్మోహన్ రెడ్డి ఎన్నికల వ్యూహకర్త కోసం అన్వేషించారు. ఎన్నికల వ్యూహంలో ఆరితేరిన ప్రశాంత్ కిషోర్ ను వ్యూహకర్తగా పెట్టుకున్నారు. 2018లో పాదయాత్ర సమయంలోనే పార్టీ శ్రేణులకు స్వయంగా పరిచయంచేశారు ప్రశాంత్ కిషోర్ ను జగన్మోహన్ రెడ్డి. అది మొదలు 2019 ఎన్నికల్లో అఖండ మెజారిటీతో విజయం సాధించే వరకు వారి జర్నీ కొనసాగింది. కానీ అకస్మాత్తుగా ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయవేత్తగామారిపోయారు ప్రశాంత్ కిషోర్. అయినా సరే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం కూటమికి గౌరవ సలహాలు, సూచనలు అందించారు ప్రశాంత్ కిషోర్.ప్రస్తుతం బీహార్ రాజకీయాల్లో బిజీగా ఉన్నారు ప్రశాంత్ కిషోర్. మొన్న ఆమధ్యన మంత్రి నారా లోకేష్ ఢిల్లీ వెళ్ళినప్పుడు ప్రశాంత్ కిషోర్ తో చర్చించారు. పలు అంశాలపై వారిద్దరూ మాట్లాడుకున్నారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో ఇబ్బందుల్లో ఉంది. ఇటువంటి పరిస్థితుల్లోప్రశాంత్ కిషోర్ ను ఆశ్రయిస్తే.. తాను రాజకీయాల్లో బిజీగా ఉన్నానని.. తరువాత చూద్దామంటూ దాటవేత ధోరణి చూపించినట్లు తెలుస్తోంది. అయితే రుషిరాజ్ సింగ్ స్థానంలో ప్రశాంత్ కిషోర్ వేరే వ్యక్తి పేరునుసూచించినట్లు సమాచారం. త్వరలో ఆయన ఐప్యాక్ బృందానికి సారథ్యం వహిస్తారని కూడా ప్రచారం నడుస్తోంది. దీనిపై త్వరలో క్లారిటీ రానున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# 2047 నాటికి ఏపీ నంబర్ 1 రాష్ట్రం అవుతుంది

- మొదటి పేజి తరువాయి

దీని కోసం 15 వేల టన్నులకు పైగా పాడైన బియ్యం, నూకలు, పంట వ్యర్థాల కొనుగోలు చేస్తోంది. దీని వల్ల రైతులకు మేలు జరుగుతుంది. రైతుల సంక్షేమంతో పాటు ఇథనాల్ తయారు చేస్తూ విశ్వసముద్ర యాజమాన్యం దేశ ప్రగతికి తోడ్పడుతోంది. అలాగే పశు సంపదను కాపాడేందుకు కొత్త ప్రయోగం చేయటం అభినందనీయం. వివిధ ప్రాంతాల నుంచి తెచ్చిన గోవులను సంరక్షిస్తున్నారు. ఒంగోలు జాతి పశువులను సంరంక్షిచడంపై ప్రత్యేకంగా గోశాల ఏర్పాటు చేయడమే కాకుండా.. శాస్త్రీయ పద్ధతుల్లో పునరుత్పత్తికి చింతా శశిధర్ ఫౌండేషన్ పని చేస్తోంది. 'పవర్ ఆఫ్ బుల్' అనే విధానంలో విద్యుత్పత్తి చేపట్టడం వినూత్న ప్రక్రియ. ఈ విధానం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 5 కిలోవాట్లను ఇన్ హౌస్ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఇక నంద గోకులం లైఫ్ స్కూల్ ద్వారా ప్రతిభ కలిగిన, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉత్తమ విద్యను అందిస్తున్నారు. సమాజానికి తిరిగి ఇవ్వటం అనే విధానంలో భాగమే పీ4. డబ్బులు ఇవ్వటం ఒక్కటే కాదు చేయూత ఇవ్వడమనేది పీ4 విధానంలో ముఖ్యమైన అంశం" అని చంద్రబాబు వివరించారు.

**భవిష్యత్తులో భారీ పెట్టుబడులు**

"విశాఖకు ఇప్పటికే భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నాం. రూ.88 వేల కోట్లతో ఓ దేశచరిత్రలోనే అతిపెద్ద పెట్టుబడిగా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు ఆల్గారిథమ్స్ కూడా రాసేలా మన పిల్లలు సిద్ధం అవుతున్నారు. 2047కి భారత్ నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా తయారవుతుంది. ఏపీ దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉంటుంది" అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు హాజరయ్యారు.

# ఆరోగ్యశ్రీపై కుట్ర జరుగుతోంది...

రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం భారీ కుట్రకు పాల్పడుతోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రైవేట్ ఆరోగ్య బీమాను ప్రవేశపెట్టడం వెనుక, పేదలకు సంజీవనిలాంటి ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా చంపేసే దురుద్దేశం దాగి ఉందని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు.దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల కోసం ఆరోగ్యశ్రీని ఒక దైవవరంగా తీసుకొస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు దానిని నిర్వీర్యం చేస్తూ రాక్షసుడిలా వ్యవహరిస్తున్నారని షర్మిల విమర్శించారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.2,700 కోట్ల బకాయిలు పేరుకుపోవడం వల్లే, ఆయా ఆసుపత్రులు సమ్మెకు దిగాయని, నెల రోజులుగా ఓపీ సేవలు నిలిచిపోయినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు. ఇది ప్రజారోగ్యంపై ప్రభుత్వానికున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు.

ఎన్నికల సమయంలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు, ఇప్పుడు దానిని కేవలం 10 శాతానికి కుదించి రూ.2.5 లక్షల ప్రైవేట్ బీమాతో సరిపెట్టడం మోసగించడమేనని షర్మిల ఆరోపించారు. "రూ.2.5 లక్షలు దాటితే మళ్లీ ఆరోగ్యశ్రీ కింద ఇస్తామనడంలో ఆంతర్యం ఏమిటి? ప్రైవేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకే ప్రభుత్వ పథకాన్ని బలి చేస్తున్నారా?" అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ కోసం ఏటా రూ.4 వేల కోట్లు కేటాయించడానికి వెనుకాడే ప్రభుత్వం, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు వేల కోట్లు ఎలా దోచిపెడుతుందని నిలదీశారు.

దేశంలో ప్రైవేట్ బీమాను అమలు చేసిన 18 రాష్ట్రాల్లో 16 రాష్ట్రాలు తిరిగి ప్రభుత్వ ట్రస్ట్ విధానానికే మళ్లాయని షర్మిల గుర్తుచేశారు. ప్రైవేట్ బీమా వల్ల ప్రజలపై భారం తప్ప ప్రయోజనం లేదని ఆ రాష్ట్రాలు గ్రహించాయని తెలిపారు. ఇంతకాలం విజయవంతంగా నడుస్తున్న ట్రస్ట్ విధానాన్ని పక్కనపెట్టి, ప్రైవేట్ బీమాను ఎందుకు తీసుకొస్తున్నారో చంద్రబాబు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రైవేట్ బీమాకు అనుసంధానించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ట్రస్ట్ విధానంలోనే ఆరోగ్యశ్రీని కొనసాగించాలని కోరారు. ఆసుపత్రులకు ఉన్న రూ.2700 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేసి, వైద్య సేవలు పునరుద్ధరింపజేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# విశాఖ ఇక మినీ ముంబై...

- మొదటి పేజి తరువాయి

అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. విశాఖను దేశ ఆర్థిక రాజధాని ముంబై తరహాలో ఒక శక్తివంతమైన ఆర్థిక, సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఇప్పటికే గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలు విశాఖకు వస్తున్నాయని, నగరాన్ని ఒక అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మార్చడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ పెట్టుబడులతో విశాఖ స్వరూపం పూర్తిగా మారిపోనుందని, మౌలిక సదుపాయాలు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

**అమరావతి నిర్మాణ పనులకు వేగం**

రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా కూడా కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. అమరావతిలో రూ. 212 కోట్ల అంచనా వ్యయంతో నూతన రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. దీంతో పాటు, రాజధాని పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్లలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన నిధులలో 25% సీఆర్డీఏ (%జ=ణూ%) ద్వారా కేటాయించాలని నిర్ణయించారు. ఈ చర్యలతో రాజధాని ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన మరింత ముందుకు సాగనుంది. వీటితో పాటు పలు సంస్థలకు అవసరమైన భూ కేటాయింపులు, ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన కరువు భత్యం (డీఏ) వంటి అంశాలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, కేవలం పెట్టుబడులకు ఆమోదం తెలపడమే కాకుండా, ఆయా సంస్థలు క్షేత్రస్థాయిలో తమ కార్యకలాపాలను వేగంగా ప్రారంభించేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖల మంత్రులపై ఉందని స్పష్టం చేశారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ఎంతో కష్టపడుతున్నాం. ఈ ప్రణాళికల ఫలాలు ప్రజలకు చేరేలా, వాటి ప్రాముఖ్యతను వారికి అర్థమయ్యేలా వివరించాలి," అని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మంత్రులు చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు.

# బిడ్డా.. ఆఫ్ఘన్ల ధైర్యాన్ని పరీక్షించొద్దు

- మొదటి పేజి తరువాయి

పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ దేశంలో ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచి పెట్టామని స్పష్టం చేసిన ఆయన, శాంతి స్థాపన కోసం పాకిస్థాన్ కూడా తమ మార్గాన్ని అనుసరించాలని హితవు పలికారు. అంతేకాకుండా, కాబూల్‌పై జరిగిన వైమానిక దాడుల వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని సంచలన ఆరోపణలు చేశారు.ఈరోజు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో సమావేశమైన అనంతరం ముత్తఖీ విలేకరులతో మాట్లాడారు. "గత నాలుగేళ్లలో లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలను ఆఫ్ఘన్ గడ్డపై నుంచి పూర్తిగా ఏరివేశాం. ప్రస్తుతం దేశంలో ఒక్క ఉగ్రవాది కూడా లేడు. అంగుళం భూమి కూడా వారి ఆధీనంలో లేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ఉద్దేశించి, "శాంతి కోసం మేం చేసినట్లుగానే ఇతర దేశాలు కూడా ఉగ్రవాద సంస్థలపై చర్యలు తీసుకోవాలి" అని సూచించారు.కాబూల్ పేలుళ్ల గురించి మాట్లాడుతూ... "ఇలాంటి చర్యల ద్వారా సమస్యలు పరిష్కారం కావు. చర్చలకు మేం సిద్ధంగా ఉన్నాం. వాళ్ల సమస్యలను వాళ్లే పరిష్కరించుకోవాలి. 40 ఏళ్ల తర్వాత ఆఫ్ఘనిస్థాన్‌లో శాంతి నెలకొంది. దీనితో ఎవరికీ ఇబ్బంది ఉండకూడదు" అని ముత్తాఖీ అన్నారు. ఆఫ్ఘన్ల ధైర్యాన్ని పరీక్షించాలని ఎవరూ ప్రయత్నించవద్దని, అలా చేయాలనుకుంటే సోవియట్ యూనియన్, అమెరికా, నాటోలను అడిగి తెలుసుకోవాలని గట్టిగా హెచ్చరించారు.మరోవైపు, భారత్‌తో సంబంధాలపై ముత్తాఖీ ప్రశంసలు కురిపించారు. ఆఫ్ఘనిస్థాన్‌తో పూర్తిస్థాయి దౌత్య సంబంధాలను పునరుద్ధరించాలని భారత్ నిర్ణయించడంపై హర్షం వ్యక్తం చేశారు. కాబూల్‌లోని భారత టెక్నికల్ మిషన్‌ను పూర్తిస్థాయి రాయబార కార్యాలయంగా అప్‌గ్రేడ్ చేస్తామని జైశంకర్ హామీ ఇచ్చారని తెలిపారు. భూకంపం సంభవించినప్పుడు మొదటగా స్పందించి ఆదుకున్నది భారతేనని గుర్తుచేసుకున్నారు. పరస్పర గౌరవం, వాణిజ్యం ఆధారంగా భారత్‌తో బలమైన స్నేహాన్ని కోరుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

# ఎస్ఐపై మాజీ మంత్రి పేర్ని నాని ఫైర్... మచిలీపట్నంలో ఉద్రిక్తత

- మొదటి పేజి తరువాయి

పోలీస్ స్టేషన్ వద్ద కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

వివరాల్లోకి వెళితే, వైసీపీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్నను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. అయితే, మాట్లాడదాం రమ్మని పోలీస్ స్టేషన్‌కు పిలిపించిన తర్వాత, ఎలాంటి సమాచారం లేకుండా అదుపులోకి తీసుకున్నారంటూ పేర్ని నాని తీవ్రంగా మండిపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఆయన పోలీస్ స్టేషన్‌కు చేరుకుని, సుబ్బన్న అరెస్టుకు గల కారణాలపై ఎస్ఐను నిలదీశారు.మెడికల్ కాలేజీ వద్ద జరిగిన ఓ ధర్నా కేసుకు సంబంధించి ఈ అరెస్ట్ జరిగినట్లు తెలుస్తోంది. ఇదే కేసులో

పలువురు వైసీపీ కార్యకర్తలను రోజూ పోలీస్ స్టేషన్‌కు పిలిపిస్తూ మానసికంగా వేధిస్తున్నారని పేర్ని నాని ఆరోపించారు. ఒక పద్ధతి ప్రకారం తమ పార్టీ శ్రేణులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని ఆయన పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కార్యకర్తల అరెస్టులు, వేధింపులు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించినట్లు సమాచారం.

# పిల్లలను దీపావళి పండుగ జరుపుకోనివ్వండి: సుప్రీంకోర్టుకు ఢిల్లీ-ఎన్సీఆర్ రాష్ట్రాలు

- మొదటి పేజి తరువాయి

ఎదురు చూస్తుంటారని తెలిపాయి. అయితే పర్యావరణహితమైన బాణసంచాతో వారిని పండుగ చేసుకోనివ్వాలని రాష్ట్రాలు కోరాయి.ఈ మేరకు ఎన్సీఆర్ (నేషనల్ క్యాపిటల్ రీజియన్ రాష్ట్రాలు – ఢిల్లీతో పాటు హర్యానా, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని రాజధాని ప్రాంత జిల్లాలు) రాష్ట్రాల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, న్యాయమూర్తి జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనాన్ని కోరారు.

ఢిల్లీ–ఎన్సీఆర్ పరిధిలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో ఉన్నందున బాణసంచా విక్రయాలను నిషేధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఏప్రిల్ 3న తీర్పు వెలువరించింది. అయితే దీపావళి రోజున రాత్రి 8 నుంచి 10 గంటల వరకు పర్యావరణ హిత బాణసంచా కాల్చడానికి అనుమతివ్వాలని కోరారు.

కొన్ని షరతులతో ఎన్సీఆర్ పరిధిలో బాణసంచా ఉపయోగాన్ని అనుమతించవచ్చని కోర్టును కోరారు. జాతీయ పర్యావరణ ఇంజినీరింగ్ పరిశోధన సంస్థ ఆమోదించిన పర్యావరణ హిత బాణసంచా మాత్రమే తయారు చేసి, విక్రయించేలా సూచించాలని తుషార్ మెహతా కోరారు. అత్యధిక పేలుడు స్వభావమున్న టపాసులు తయారు చేయకుండా రాష్ట్రాలు, ఢిల్లీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటాయని అన్నారు. వ్యాపారులు కూడా అనుమతి పొందిన క్రాకర్లను మాత్రమే విక్రయించేలా చూడాలని అన్నారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది.

# టెక్ ప్రపంచంలోకి రిషి సునాక్... మైక్రోసాఫ్ట్ సలహాదారుగా నియామకం

- మొదటి పేజి తరువాయి

సీనియర్ సలహాదారుగా చేరినట్లు ప్రకటించారు. గత జులైలో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఓటమి తర్వాత కన్జర్వేటివ్ పార్టీ నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకున్న సునాక్, ప్రస్తుతం పార్లమెంట్ సభ్యునిగా కొనసాగుతున్నారు.ఈ కొత్త బాధ్యతల గురించి రిషి సునాక్ తన లింక్డ్ఇన్ పోస్టులో స్వయంగా వెల్లడించారు. ఈ రెండు పదవుల ద్వారా తనకు లభించే ఆదాయాన్ని మొత్తం తన భార్య అక్షతా మూర్తితో కలిసి ప్రారంభించిన 'ది రిచ్‌మండ్ ప్రాజెక్ట్' అనే ఛారిటీ సంస్థకు విరాళంగా ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయంపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.ఆంత్రోపిక్ సంస్థలో సునాక్ పాత్ర ప్రధానంగా అంతర్గత వ్యవహారాలకు, వ్యూహాత్మక సలహాలకు మాత్రమే పరిమితం కానుంది. ప్రపంచ ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరిణామాలపై ఆయన కంపెనీకి మార్గనిర్దేశం చేస్తారు. ఇక మైక్రోసాఫ్ట్‌లో కూడా ఆయన ఇదే తరహా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. త్వరలో జరగబోయే మైక్రోసాఫ్ట్ వార్షిక సదస్సులో ఆయన ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది.ఈ నియామకాలకు సంబంధించి బ్రిటన్‌లో మాజీ మంత్రులు, ఉన్నతాధికారుల కొత్త ఉద్యోగాలపై నిబంధనలను పర్యవేక్షించే 'అడ్వైజరీ కమిటీ ఆన్ బిజినెస్ అపాయింట్‌మెంట్స్ ( నిర్దేశించిన షరతులకు పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు ఆంత్రోపిక్ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. నిబంధనల ప్రకారం, రిషి సునాక్ మంత్రి పదవి నుంచి వైదొలిగిన నాటి నుంచి రెండేళ్ల పాటు ఈ కంపెనీల తరఫున బ్రిటన్ ప్రభుత్వాన్ని లాబీయింగ్ చేయడానికి వీల్లేదు. అలాగే, ప్రభుత్వంలో ఉన్నప్పుడు తనకు తెలిసిన రహస్య సమాచారాన్ని

ఈ పదవుల కోసం ఉపయోగించకూడదని ACOBA స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.గత జులైలో రిషి సునాక్ ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మన్ శాక్స్‌లో సలహాదారుగా తిరిగి చేరిన విషయం తెలిసిందే. 2000వ దశకం ప్రారంభంలో ఆయన ఇదే సంస్థలో అనలిస్ట్‌గా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు.

# డొనాల్డ్ ట్రంప్‌కి దక్కని నోబెల్ శాంతి బహుమతి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతోకాలంగా ఆశిస్తున్న నోబెల్ శాంతి బహుమతి ఈసారి కూడా ఆయనకు అందని ద్రాక్షగానే మిగిలింది. భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానంటూ చేసిన ప్రచారంతో సహా, అనేక వివాదాస్పద వాదనలతో ఈ పురస్కారం కోసం తీవ్రంగా ప్రయత్నించిన ట్రంప్‌కు నిరాశే ఎదురైంది. 2025 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతిని వెనిజులాకు చెందిన విపక్ష నేత, ప్రజాస్వామ్య ఉద్యమకారిణి మరియా కొరినా మచాడోకు అందిస్తున్నట్లు నోబెల్ కమిటీ ప్రకటించింది.నోబెల్ బహుమతి ప్రకటన అనంతరం కమిటీ ఛైర్మన్ జార్గెన్ వాట్నే ఫ్రైడ్నెస్ మాట్లాడుతూ, తమ నిర్ణయం కేవలం గ్రహీతల ధైర్యసాహసాలు, చిత్తశుద్ధిపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. "ప్రతి ఏటా మాకు వేలాది సిఫార్సు లేఖలు వస్తాయి, మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారాలు జరుగుతాయి. కానీ మా నిర్ణయాలు ఆల్ఫ్రెడ్ నోబెల్ సంకల్పానికి అనుగుణంగానే ఉంటాయి" అని ఆయన తెలిపారు. ఈ వ్యాఖ్యలు పరోక్షంగా ట్రంప్ ప్రచార సరళిని ఉద్దేశించినవేనని విశ్లేషకులు భావిస్తున్నారు. వెనిజులాలో ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న కీలకమైన, ఐక్యతా శక్తిగా మరియా కొరినాను కమిటీ ప్రశంసించింది.నోబెల్ పురస్కారం కోసం ట్రంప్, వైట్‌హౌస్ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాయి. గత నెల ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో కూడా ట్రంప్ తన శాంతి యత్నాల గురించి గొప్పగా చెప్పుకున్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య మే నెలలో ఉద్రిక్తతలను తానే చల్లార్చానని ఆయన బలంగా వాదించారు. అయితే, పాకిస్థాన్ ప్రత్యక్ష అభ్యర్థన మేరకే కాల్పుల విరమణ జరిగిందని, ఇందులో ట్రంప్ పాత్ర ఏమీ లేదని భారత్ అప్పట్లోనే తీవ్రంగా ఖండించింది.దీనితో పాటు ఇజ్రాయెల్-ఇరాన్, రువాండా-కాంగో, సెర్బియా-కొసోవో సహా మొత్తం ఏడు యుద్ధాలను తానే పరిష్కరించినట్లు ట్రంప్ చెప్పుకున్నారు. వాస్తవానికి వీటిలో కొన్ని పూర్తిస్థాయి యుద్ధాలు కాకపోగా, మరికొన్నింటిలో ఉద్రిక్తతలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నోబెల్ బహుమతిపై ట్రంప్‌కు ఉన్న ఆసక్తి గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకు గతంలో ఈ పురస్కారం వచ్చినప్పుడు, ఏమీ చేయకుండానే ఆయనకు బహుమతి ఇచ్చారంటూ ట్రంప్ తీవ్రంగా విమర్శించిన విషయం తెలిసిందే.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు





# వాడపల్లి తిరుమలలో...

# ఆధ్యాత్మికోత్సవాల సందడి

## 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం











**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 10:** భక్తి, భవానలతో కళకళలాడుతూ కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రం ఆధ్యాత్మిక ఉత్సవాల మేళవింపుగా మారింది. శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఆలయ వేద పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదా చార్యులు ఆధ్వర్యంలో స్వస్తి వచనం, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, ఋత్విక్ వరుణ, దీక్షా ధారణ, అగ్నిప్రతిష్టాపన కార్యక్రమాలు వేదఘోషల మధ్య నిర్వహించబడ్డాయి.ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు దంపతులు, ఆయన సోదరుడు ముదునూరి రాంబద్రరాజు దంపతులు, ఆలయ ఈవో ఎం.ఎస్. చక్రధర రావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అకల్మష హోమం, దిగ్దేవతా ప్రార్థన, విశేషార్చన, తీర్థ ప్రసాద వితరణతో మొదటి రోజు పూజాకార్యక్రమాలు శాస్త్రోక్తంగా ముగిశాయి.సాయంత్రం 5:01 గంటలకు ప్రారంభమైన ద్వితీయ కార్యక్రమాల్లో విష్వక్సేన పూజ, మృత్తికా సంగ్రహణం, శాలావిహరణ, అంకురార్పణ, వాస్తు పూజ, అగ్నిమధనం, త్రేతాగ్ని ప్రాణయన, వాస్తు హోమం, ధ్వజారోహణ, బలిహరణ వంటి ధార్మిక విధులు వైభవంగా సాగాయి.రాత్రి 7:30 నిమిషాలకు పరావాసుదేవ అలంకరణలో స్వామివారు శేషవాహన సేవలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మాడ వీధుల లో సాగిన ఊరేగింపులో భక్తుల గోవిందా గోవిందా నినాదాలతో వాడపల్లి ఆలయ పరిసరాలు మార్మోగాయి. స్వామివారి దివ్య రూప దర్శనంతో భక్తులు పరవశించి, తమకు కలిగిన ఆధ్యాత్మిక ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఆలయమంతా విద్యుత్ దీపాలతో అలంకరించబడి, భక్తులకు వైభవమైన దర్శన వాతావరణం కల్పించబడింది. భక్తుల సౌకర్యార్థం విస్తృత పార్కింగ్, క్యూలైన్‌లు, భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ ఉప కమిషనర్ ఎం.ఎస్. చక్రధర రావు తెలిపారు. “ప్రతీ ఏడాది కంటే ఈసారి కార్యక్రమాలు మరింత సద్వ్యవస్థతో, భక్తి ప్రేరణతో జరుగుతున్నాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా దర్శనం కల్పించే ఏర్పాట్లు పూర్తయ్యాయి,” అని ఆయన పేర్కొన్నారు.అక్టోబర్ 18 వరకు కొనసాగే ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజు ప్రత్యేక వాహన సేవలు, హోమాలు, అర్చనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి.

# పేద శెట్టిబలిజ గౌడ విద్యార్థినీ,విద్యార్థులకు ఆర్థిక సహాయం

**● ఈనెల 12న రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పంపిణీ**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 10**
రాష్ట్రవ్యాప్తంగా గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన పేద శెట్టిబలిజ గౌడ విద్యార్థినీ ,విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు తెలిపారు. ఈనెల 12వ తేదీన సాయంత్రం స్థానిక త్యాగరాజ కళ్యాణమండపం లో పంపిణీ కార్యక్రమం చేస్తున్నామన్నారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 300 మంది విద్యార్థినీ ,విద్యార్థులకు సుమారు 10 లక్షలు రూపాయలు సుమారు 10 లక్షల రూపాయల సి ఎస్ ఆర్ నిధుల సహాయంతో నగదు బహుమతులు ఇస్తున్నామన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రూ. 10వేల రూపాయలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రూ. 5000 రూపాయలు ప్రతిభ కనబరిచిన వారికి రూ. 3500 చొప్పున నగదు సహాయం అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సభ అధ్యక్షులు గా సత్కార కార్యక్రమం చేపట్టమన్నారు. కూటమి ప్రభుత్వంలో శెట్టిబలిజ గౌడ కులాలకు చెందిన మంత్రు లైన బీసీ , జౌళి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ , ఆంధ్రప్రదేశ్ బీసీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి లకు, ఇతర ప్రజాప్రతినిధులను సత్కరిస్తున్నట్లు సత్తి బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇరిగేషన్ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, పర్యాటక శాఖ మంత్రి పందుల దుర్గేష్, రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గం ఎమ్మెల్యేలు, కూటమి పార్టీ నాయకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఎంపీ ని విస్మరించడం గమనార్హం. సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ, గత 40 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీగా బీసీల సంక్షేమానికి ,అభివృద్ధికి కష్టపడి కట్టుబడి పని చేస్తుందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కూడా మద్యం షాపుల్లో శెట్టిబలిజ గౌడ కులస్తులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు కడియాల వీరభద్ర రావు, బుడ్డిగ రవి, బుడ్డిగ రాధ, దార అన్నవరం, మునిని బాబురావు, పీలా గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## పేద ఇంజనీరింగ్ విద్యార్థినికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి లాప్ టాప్ బహుకరణ



**రాజమహేంద్రవరం పెన్ పవర్, అక్టోబర్10**
దాతలు ముందుకొచ్చి ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. శశి ఇంజనీరింగ్ కాలేజీలో థర్డ్ ఇయర్ చదువుతున్న వి శివప్రియకు ఆదిరెడ్డి కుటుంబం, పార్టీ సభ్యుల సహకారంతో లాప్ టాప్ ను ఎమ్మెల్యే వాసు తన కార్యాలయం లో కలిసి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, శివప్రియకు లాప్ టాప్ అవసరమని చెప్పడంతో టిడిపి సభ్యులు స్పందించారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చిన పి4 ఉద్దేశ్యం కూడా ఇదేనని ఎమ్మెల్యే వాసు అన్నారు. సాయం పొందినవాళ్లు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు వెళ్లిన తర్వాత మరో పదిమందిని ఆదుకునే విధంగా తయ్యారవ్వాలని ఎమ్మెల్యే వాసు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో పి4 పిలుపును అందుకుని రాజమండ్రిలో ఒక విద్యార్థినికి లాప్ టాప్ టీడీపీ సభ్యులు అందించడం పై అభినందనలు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ, తమ భవానీ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ప్రతిఏటా పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడం,
పేద ప్రజలకు వైద్య నిమిత్తం ఆర్థిక సహాయం, క్రీడాకారులకు అవసరమైన క్రీడా పరికరాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాశీ నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, ద్వారా పార్వతి సుందరి, శివా రెడ్డి, కనకాల రాజా, దుత్తరపు గంగాధర్, అగురు ధన్ రాజ్, కప్పల వెలుగు కుమారి, చాపల చిన్నరాజు, బంగారు నాగేశ్వరరావు, కందికొండ అనంత్, మండల రవి, మండల నాయుడు, మదినా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిరోధం, సైబర్ భద్రతపై కోనసీమ ఎస్పీ "జన జాగృతి రథం" ప్రారంభం



**ఆత్రేయపురం,పెన్ పవర్ అక్టోబర్10**:సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, మహిళల పట్ల గౌరవం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ మీనా ఆధ్వర్యంలో "జన జాగృతి రథం" కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. ఈ రథం జిల్లాలోని ప్రతి గ్రామానికి చేరుకొని ప్రజల్లో మాదకద్రవ్యాల వ్యసనానికి దూరంగా ఉండడం, సైబర్ నేరాలపట్ల జాగ్రత్తలు తీసుకోవడం, మహిళలను గౌరవంగా చూడడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తుంది. ఈ రథం ఆత్రేయపురం బస్ స్టాండ్ సెంటర్ వద్దకు చేరుకోగా, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ కార్యక్రమానికి ఆత్రేయపురం ఎస్సై ఎస్. రాము ఆయన సిబ్బంది హాజరై ప్రజలకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాల చిట్కాలు వివరించారు.

## కోరుకొండ బాణాసంచా తయారీ కేంద్రాన్ని తనిఖీ..

**తాసిల్దార్ సుస్వాగతం, సిఐ, ఎస్సై..**

**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 10:** మండల కేంద్రమైన కోరుకొండ బాణాసంచా తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కోరుకొండ తాసిల్దార్ సుస్వాగతం సీఐ సత్య కిషోర్,ఎస్సై నాగార్జున ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలు ఇటువంటి పేలుడు పదార్థాలు కానీ తయారీ గాని చేపట్టడం లేదని సిఐ సత్య కిషోర్ తెలియజేశారు. కోరుకొండలో ఉన్న షాపు లైసెన్స్ టైం గడువు అయిపోయిందని అక్రమంగా ఎవరైనా తయారు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సి ఐ అన్నారు.



## బాలికలు విద్య పై దృష్టి పెట్టాలి





**కపిలేశ్వరపురం పెన్ పవర్ అక్టోబర్ 10**
అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భం గా సదస్సు
బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రమ స్వచ్ఛంద సంస్థ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సంయుక్త ఆధ్వర్యం లో
శుక్రవారం కపిలేశ్వరపురం, వల్లూరు హైస్కూల్స్ ఆవరణలో బాలికలకు అవగాహన సదస్సులు నిర్వహించారు.
బాల్య వివాహాలు,ఎత్తు పెరిగే వయసులో వచ్చే మార్పులు, బాలల అక్రమ తరలింపు, బాలికలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు, బాలికల విద్య, బాలికలకు ఆత్మరక్షణ వివిధ అంశాల పైన బాలికలకు అవగాహన సదస్సులో వివరించారు. ఈ సందర్భంగా కపిలేశ్వరపురం శ్రీ సర్వారాయ జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాలు వంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో ముందు ఉండాలంటే అది ఒక విద్యతోనే సాధ్యమవుతుంది మారుతున్న పోటీ ప్రపంచంలో బాలికలకు విద్య చాలా అవసరం, విద్యతోనే వారి యొక్క అభివృద్ధి జరుగుతుంది. దాని వలన బాల్యవివాహాలను, బాల కార్మిక వ్యవస్థను, బాలల అక్రమ రవాణాను, బాలలపై జరుగుతున్న అఘాయిత్యాలు
అరికట్టవచ్చు, అంతేకాకుండా ఆత్మరక్షణపై అవగాహన కల్పించుకోవడం ద్వారా వారికి వారిని రక్షించుకునే అవకాశం ఉంటుందనీ, ముఖ్యంగా బాలికలు సెల్ఫోన్లకు, సోషల్ మీడియాపై ప్రభావాన్ని తగ్గించుకోవడం వలన వారి యొక్క విద్యాభివృద్ధి చెంది మంచి అవకాశాలను అందుపుచ్చుకుంటారన్నారు. శ్రమ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ బి. నాగేశ్వరి మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా విద్యపై పెట్టి బాగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లూరు ప్రధానోపాధ్యాయురాలు ఎండివి లక్ష్మీ ఉపాధ్యాయులు, మహిళా పోలీస్, హెల్త్ డిపార్ట్మెంట్, ఐసిడిఎస్ టీచర్స్, బాలికలు శ్రమ స్వచ్ఛంద టీం సభ్యులు పాల్గొన్నారు.

## పేద శెట్టిబలిజ గౌడ విద్యార్థినీ,విద్యార్థులకు ఆర్థిక సహాయం

**ఈనెల 12న రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పంపిణీ**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 10**
రాష్ట్రవ్యాప్తంగా గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన పేద శెట్టిబలిజ గౌడ విద్యార్థినీ ,విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు తెలిపారు. ఈనెల 12వ తేదీన సాయంత్రం స్థానిక త్యాగరాజ కళ్యాణమండపం లో పంపిణీ కార్యక్రమం చేస్తున్నామన్నారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 300 మంది విద్యార్థినీ ,విద్యార్థులకు సుమారు 10 లక్షలు రూపాయలు సుమారు 10 లక్షల రూపాయల సి ఎస్ ఆర్ నిధుల సహాయంతో నగదు బహుమతులు ఇస్తున్నామన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రూ. 10వేల రూపాయలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రూ. 5000 రూపాయలు ప్రతిభ కనబరిచిన వారికి రూ. 3500 చొప్పున నగదు సహాయం అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సభ అధ్యక్షులు గా సత్కార కార్యక్రమం చేపట్టమన్నారు. కూటమి ప్రభుత్వంలో శెట్టిబలిజ గౌడ కులాలకు చెందిన మంత్రు లైన బీసీ , జౌళి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ , ఆంధ్రప్రదేశ్ బీసీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి లకు, ఇతర ప్రజాప్రతినిధులను సత్కరిస్తున్నట్లు సత్తి బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇరిగేషన్ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, పర్యాటక శాఖ మంత్రి పందుల దుర్గేష్, రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గం ఎమ్మెల్యేలు, కూటమి పార్టీ నాయకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఎంపీ ని విస్మరించడం గమనార్హం. సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ, గత 40 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీగా బీసీల సంక్షేమానికి ,అభివృద్ధికి కష్టపడి కట్టుబడి పని చేస్తుందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కూడా మద్యం షాపుల్లో శెట్టిబలిజ గౌడ కులస్తులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు కడియాల వీరభద్ర రావు, బుడ్డిగ రవి, బుడ్డిగ రాధ, దార అన్నవరం, మునిని బాబురావు, పీలా గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో అభ్యాసన ఫలితాలు మెరుగుపరచాలి

**● జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ రావు**





**వై రామవరం, పెన్ పవర్,అక్టోబర్ 9:** ప్రాథమిక స్థాయి విద్యార్థులలో అభ్యసనా ఫలితాలు మెరుగుపరిచే విధంగా విద్యాబోధన ఉండాలని అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ రావు తెలిపారు.
మండలంలోని పనసల పాలెం క్లస్టర్లో రెండవ దఫా టర్ల్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యార్థులలో అభ్యసనా ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని తెలిపారు. అదేవిధంగా పదవ తరగతి ఫలితాలలో కూడా నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. టర్ల్ శిక్షణా కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 జోగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పలనాయుడు, డిఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోరుకొండ-1 సచివాలయ కార్యాలయాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి సంతర్పణ..




**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 10:**
కోరుకొండ సచివాలయం-1 కార్యాలయాన్ని ఐసిడిఎస్ కోరుకొండ ప్రాజెక్ట్ కార్యాలయానికి సంతర్పణ చేయటం పట్ల పలువురు గ్రామస్తులు, నాయకులు,ప్రజా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. గత ప్రభుత్వంలో కోరుకొండ గ్రామపంచాయతీ భవనం పైన సచివాలయం వన్ భవనాన్ని నిర్మించారు. రెండు భవనాలలోనూ పంచాయితీ,సచివాలయానికి సంబంధించినటువంటి సిబ్బంది తమ విధులను నిర్వహిస్తున్నారు. ఇప్పుడు గ్రామపంచాయతీ భవనంపై ఉన్నటువంటి సచివాలయం వన్ కార్యాలయంలోకి ఐసిడిఎస్ కోరుకొండ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని తరలించారు. ఒక ప్రభుత్వ కార్యాలయంలోకి మరో ప్రభుత్వ కార్యాలయం రావాలి అంటే స్పష్టమైనటువంటి ఆదేశాలు, జిల్లా కలెక్టర్ వారి అనుమతి తప్పనిసరి .అలాంటిదేమీ లేకుండా చట్టవిరుద్ధంగా సచివాలయ కార్యాలయాన్ని అప్పగించడం తగదని కోరుకొండ గ్రామస్తులు అంటున్నారు.

## రహదారుల పునర్నిర్మాణ, మరమ్మతులకు నిధులు విడుదల .

**చంద్రబాబు,పవన్ కు కృతజ్ఞతలు.**



**రౌతులపూడి పెన్ పవర్ అక్టోబర్ 10**
రౌతులపూడి మండలంలోని రహదారుల పునర్నిర్మాణ, మరమత్తుల అభివృద్ధికి నిధులు విడుదలపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు . మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తమరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల నాయకుల సమక్షంలో ములగపూడి గ్రామంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొంతమంది వక్తులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని కుంటిపరిచిందని తెలియజేశారు. ఈనాడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇచ్చిందని ఈ ప్రాధాన్యతే రహదారుల అభివృద్ధిని మండల నాయకులు అన్నారు. రౌతులపూడి శివాలయము నుండి శంఖవరం రహదారి మరమత్తుల 8.4 కిలోమీటర్ల రోడ్డు పునర్ నిర్మాణ పనులకు 3.4 లక్షలు (మూడు కోట్ల 40 లక్షలు), బలరాంపురం-ఏ మల్లవరం -ఎస్ అగ్రహారం రోడ్డు అభివృద్ధికి 3.5 లక్షలు (మూడు కోట్ల 50 లక్షలు) ప్రత్యేక నిధుల ద్వారా మంజూరు అయ్యాయని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గంటిమళ్ల రాజ్యలక్ష్మి సమావేశంలో తెలియపరిచారు. మండల అభివృద్ధికి రహదారులకు నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మండల ప్రజానీకం తరఫున మండల నాయకత్వం మీడియా సమావేశం ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటివరకు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడిగా కొనసాగిన తమరాల సత్యనారాయణ ను మరోసారి మండల పార్టీ పగ్గాలు అప్పగించి బాధ్యతలు పెంచి ఆయనకు మరోసారి శుభాకాంక్షలు తెలియజేసి, సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యిట్టంశెట్టి సూర్య భాస్కరరావు, సొసైటీ అధ్యక్షులు పైడిరాజు, బలరాంపురం బలరాంపురం ఎంపీటీసీ రవి, కత్తిపూడి సత్రం చైర్మన్ చంద్రమౌళి, ఎ మల్లవరం యువ నాయకులు గురునాథ్, కిల్లాడ వరహాలు, పసగడుగుల రమణ మరియు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు యోగాపై అవగాహనా కార్యక్రమం



**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 10:** అన్నదేవరపేట గ్రామానికి చెందిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ 25వ పెళ్లి రోజును పురస్కరించుకొని గురువారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో 50 మంది అన్నదేవరపేట ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు చికెన్ బిర్యాని ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా జంక్ ఫుడ్ వంటివి ఆరోగ్యానికి మంచిది కాదని, ప్రతీ ఒక్కరూ అలాంటి ఫుడ్ ని తీసుకోకూడదని ఈ సందర్భంగా సూచించారు. ప్రపంచ తపాల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పొదుపుపై అవగాహన కోసం ఒక్కొక్కరికి ఒక కిడ్డీ బ్యాంక్, మనీ మేనేజ్మెంట్ కోసం పుస్తకం, పెన్ అందజేయడం జరిగింది. అలాగే హాస్టల్లో ప్రథమ చికిత్స కోసం ఫస్ట్ ఎయిడ్ కిట్ అందజేయడం జరిగింది. అనంతరం యోగా, జీవనశైలిపై అవగాహన కల్పించి రాబోయే రోజుల్లో ఉచితంగా యోగ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ఉండి వినోద్ కుమార్, బొర్రా సాయి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి

- పేదల పాలిట పెన్నిధి : ఎంపీ సానా సతీష్ బాబు



**కాకినాడ/తుని, పెన్ పవర్, అక్టోబర్ 10**:"ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే ఆనందమయమైన సమాజం నిర్మించగలం, వాటితోనే అత్యుత్తమ అభివృద్ధి సాధించ వచ్చు" అని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అన్నారు.ఒక కుటుంబంలో ఎవరో ఒకరు అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం మొత్తం కలత చెందుతుందని, అటువంటి సమయంలో ప్రజల బాధలను తగ్గించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఆవిష్కరించిన ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిజంగా పేదల పాలిట పెన్నిధిగా నిలుస్తోందని ఎంపీ పేర్కొన్నారు.ప్రభుత్వం ఎటువంటి రాజకీయ పక్షపాతాలు లేకుండా, మానవతా దృక్పథంతో బాధితులకు అవసరమైన వైద్య ఖర్చులను భరించేలా ఆర్థిక సహాయం అందిస్తోందని ఆయన తెలిపారు.ఈ సంకల్పానికి తోడుగా ప్రజల సమస్యలను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తూ, పేదలకు అండగా నిలుస్తున్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు సిఫార్సుతో నలుగురు బాధితులకు మొత్తం రూ.13,52,134 విలువైన చెక్కులను పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ు 'మీ కుటుంబాన్ని పెద్ద కొడుకుగా నేను ఆదుకుంటాను' అనే వాక్యానికి తగ్గట్టుగా ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది" అని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "ప్రతి ప్రాణం విలువైనదే" అనే సంకల్పాన్ని మరోసారి బలంగా చాటిందని ఎంపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తుని శాసన సభ్యురాలు మరియు ప్రభుత్వ విప్ యనమల దివ్య, మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, కూటమి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాడపల్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఐజీ అశోక్ కుమార్ సంతృప్తి

- భక్తి పూర్వంగా సిద్ధమైన వాడపల్లి, భద్రతా కట్టుదిట్టతతో ముస్తాబు





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 10:**డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వాడపల్లి శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తి ఉత్సాహం, భద్రతా బలోపేతం,ఆధునిక సౌకర్యాల సమన్వయంతో వాడపల్లి ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక కేంద్రంగా మారాయి.ఈ నేపథ్యంలో ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ ఐపీఎస్ శుక్రవారం వాడపల్లిని సందర్శించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతోపాటు డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్, కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్. విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్సై రాము, వాడపల్లి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తదితర అధికారులు పాల్గొన్నారు. ఐజీ మాట్లాడుతూ, గత ఏడాదితో పోలిస్తే వాడపల్లి ఆలయం మరింత అభివృద్ధి చెందింది. మాడవీధులు విస్తరించడంతో భక్తులకు మరింత సౌలభ్యం ఏర్పడింది. దక్షిణ, ఉత్తర సింహ ద్వారాల విస్తరణతో దర్శన మార్గాలు విస్తరించాయి. ఈ మార్పులు ఆలయ నిర్వహణలో విజ్ఞతను ప్రతిబింబిస్తున్నాయి," అని అభిప్రాయపడ్డారు.

# ఏలేరు ప్రాజెక్టుకు రక్షకుడుగా ఒకే ఒక్కడు.

## క్రూర జంతువులు, విష సర్పాలు, విష కీటకాలు భయంతో బిక్కు బిక్కు మంటూ...





**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 10:** ఏలేరు ప్రాజెక్ట్ కు రక్షకుడుగా ఒకే ఒక్కడు విధులు నిర్వహిస్తుండడం చాలా ఆశ్చర్యకరమైన విషయం. అటవీ ప్రాంతంలో, చెమ్మ చీకట్లో ఒకే ఒక్కడు డ్యూటీ చేయడం అంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకున్నట్లే. ఎప్పుడు ఏ క్రూర జంతువు వస్తుందో తెలియదు. ఈ ప్రాంతంలో అప్పుడప్పుడు పులులు, తోడేళ్లు, అడవి పందులు, గొర్ర గేదెలు తిరిగిన అన్న వాళు ్ళ అనేకం. ఏదైనా క్రూర జంతువు దాడి చేస్తే ఆదుకునే నాధుడే లేని పరిస్థితి. ఇది చాలాదన్నట్లు వివిధ రకాల విష సర్పాలు, తేళ్లు, విష కీటకాలు రాత్రి వేళల్లో డ్యూటీలు చేస్తున్న వారిపై దాడి చేయడం, ప్రాణహాని నుంచి తృటిలో తప్పించుకోవడం సర్వసాధారణ మైపోయింది.భయం గుప్పెట్లో డ్యూటీ చేయలేక తమకు తోడుగా సుమారు 10 కుక్కలను తమ సొంత ఖర్చులతో సిబ్బంది పెంచుకొంటున్నారు.

సహజ సిద్ధంగా ఏర్పడిన కొండల నడుమ ఆరు మట్టిగట్లు, 10 భారీ ఎంత గేట్లతో నిర్మించబడిన ఒక స్పిల్ రెగ్యులేటర్ ఉన్నాయి. మొత్తం ఏడు గట్ల నిర్వహణకు సిబ్బంది లేరు. దీంతో ప్రాజెక్టు రక్షణ, పర్యవేక్షణ శూన్యం అనే చెప్పాలి. ఏలేశ్వరం పట్టణానికి 3 కిలోమీటర్ల దూరంలో కొండల నడుమ సుమారు 40 సంవత్సరాల క్రితం ఏలేరు జలాశయం నిర్మించబడింది. అప్పటినుండి ఏలేరు రిజర్వాయర్ నిర్వహణకు నియమించబడిన ఉద్యోగస్తులు రిటైర్ కావడంతో ప్రస్తుతం కేవలం ఆరుగురు సిబ్బంది మాత్రమే ఉన్నారు. వాళ్లు కూడా స్పిల్ వే రెగ్యులేటర్ ఆపరేటింగ్ స్టాప్ మాత్రమే. గేట్ల దగ్గర వాచ్ మెన్ లు గా పనిచేసినవారు రిటైర్ కావడంతో ఒకే ఒక్కడు మిగిలాడు. రిజర్వాయర్ రహదారులు తుప్పల, భారీ వృక్షాలతో మూసి వేయబడ్డాయి. ఇక్కడ గేట్ల వద్ద బిక్కుబిక్కుమంటూ భయం గుప్పెట్లో డ్యూటీ చేయవలసిందే. భయంకరమైన పాములు, తేళ్లు, అనేక విష కీటకాలు సంచరిస్తున్నాయి. ఏ క్షణంలో ఏ ఆపద కలుగుతుందోనని బతుకు జీవుడా అంటూ డ్యూటీ చేసే పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో ట్రేడ్ మేన్, వైర్ మేన్, గేట్స్ ఆపరేటర్, ఇద్దరు హెల్పర్లు గేట్ మాన్ చేసే డ్యూటీని అధికారులు బలవంతంగా రుద్దుతున్నారు. వీరికి సంబంధం లేని గేట్మెన్ డ్యూటీ వేసి విధులు నిర్వర్తించేలా అధికారులు హుకుం జారీ చేయడం అన్యాయమే. ఇక మట్టి గట్ల నిర్వహణ విషయానికి వస్తే అసలు సిబ్బందే లేరు. అంటే ప్రాజెక్ట్ పర్యవేక్షణ శూన్యమే. ప్రాజెక్ట్ నిర్వహణకు మాత్రం ఒకే ఒక్క డి.ఈ. ఉన్నారు. ఆయన కూడా ఇప్పుడు సెలవులో. గత జగన్ ప్రభుత్వం ఏలేరు రిజర్వాయర్ పై చిన్న చూపే చూసింది. ప్రస్తుత రాష్ట్ర ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుంది. రానున్న రోజుల్లో వరదలు వస్తే ప్రభుత్వం చేతులు ఎత్తేయడం తప్ప ఏమీ చేయలేని పరిస్థితుల్లో పాలను సాగుతుంది. ఏలేరు రిజర్వాయర్ ను నిర్లక్ష్యం చేయడం సరైన పద్ధతి కాదని పలువురు ఆరోపిస్తున్నారు.

## ఉద్యోగులు సెలవు పెట్టారా? డ్యూటీకి డుమ్మా కొట్టారా?!

### దొంగలకు , అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా వై ఆర్ పి.







**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 10**: ఏలేరు జలాశయ నిర్వహక ఇంజనీరింగ్ కార్యాలయాల్లో ఒక డివిజన్, రెండు సబ్ డివిజన్లు వై ఆర్ సి కాలనీకి అనుకొని ఉన్నాయి. జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏలేరు రిజర్వాయర్ నిర్మాణం విభాగంగా చెప్పబడే డివిజన్ కార్యాలయం లో విధి నిర్వహణలో అధికారులు గానీ, సిబ్బంది గాని శుక్రవారం డ్యూటీ కి హాజరు కాలేదు. అలాగే సబ్ డివిజన్ 2,3లలో ఇదే పరిస్థితి. డివిజన్ లో అధికారులు, సిబ్బంది కలిపి మొత్తం 7గురు పనిచేస్తున్నారు. కానీ సీనియర్ అసిస్టెంట్ బిజీకే బాలాజీ ఒక్కరు మాత్రమే విధులకు హాజరయ్యారు. అలాగే సబ్ డివిజన్ 2 లో సీనియర్ అసిస్టెంట్ బి. శ్రీహరి, 3లో జూనియర్ అసిస్టెంట్ ఎన్ ప్రసాద్ మాత్రమే విధుల్లో ఉన్నారు. ఈ విభాగాల్లో ఇద్దరు డి.ఈ.లు, ఒక సీనియర్ అసిస్టెంట్ డ్యూటీలకు రాలేదు. అనగా ఒక్కొక్క ఆఫీస్ కు ఒక్కొక్క ఉద్యోగి మాత్రమే డ్యూటీ కి హాజరవ్వడం గమనార్హం. మిగిలిన వారి కోసం వివరణ కోరగా వారు సరైన సమాధానం ఇవ్వలేకపోయారు. కారణం లీవ్ పెట్టి ఉంటారని, లేదా క్యాంపు పనిపై వెళ్లి ఉంటారని నీళ్లు నములు తున్నారే తప్ప, స్పష్టమైన వివరణ చెప్పలేకపోయారు. ఇది ఒక పర్యాయం కాదు. చాలాసార్లు అధికారులు విధులకు డుమ్మా కొట్టడం వైఆర్సీ ఇంజనీరింగ్ విభాగంలో ఇది సర్వ సాధారణమైపోయింది. కారణం అధికారులు ఎవరూ స్థానికంగా నివాసం ఉండకపోవడంతో, ఒకటి లేదా రెండు రోజులు సెలవులు వస్తే మరో రెండు రోజులు ముందు నుంచి ఆఫీసులకు ఎవరూ రావడంలేదని, విధులకు డుమ్మా కొడుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు తరచూ విధులకు రాకపోవడం వల్ల ఏలేరు రిజర్వాయర్ దొంగలకు ఇష్టా రాజ్యంగా మారిందని, రాత్రి పగలు తేడా లేకుండా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే సంబంధిత ఉన్నత అధికారులు సమస్యపై దృష్టి సారించి ఏలేరు జలాశయ నిర్వహణ అధికారులు, సిబ్బంది ఎవరి అనుమతి తీసుకొని విధులకు హాజరు కావడం లేదో సంబంధిత ఉన్నతాధికారులు స్పష్టంగా ప్రకటించాలని స్థానికులు కోరుతున్నారు. ఒకవేళ అనాధికారికంగా విధులకు హాజరుకాని వాళ్లపై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.



## ఆర్ట్స్ కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల పై అవగాహన






**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 10** తూర్పుగోదావరి జిల్లా డి. నరసింహ కిషోర్ ఆదేశాల ప్రకారము స్థానిక గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్స్ మహిళల రక్షణ గురించి అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.బి.ఎం మురళీకృష్ణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ అవగాహన సదస్సు లో అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ మహిళలు , బాలికలపై జరిగే లైంగిక దాడులపై వారిలో విస్తృత అవగాహన కల్పించారు. మహిళలకు ఆత్మరక్షణ విధానాలపై , సైబర్ నేరాలు, సోషల్ మీడియా యాప్స్ నష్టాలు, పోక్సో చట్టం , శక్తి యాప్ ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు. మహిళలు శక్తి యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని, ఎవరికైనా ఎటువంటి ఆపద వచ్చినా, ఏ సమయంలో నైనా శక్తి యాప్ ద్వారా పోలీస్ ల సహాయం కోరవచ్చునని తెలిపారు. సైబర్ నేరాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని, గుర్తుతెలియని, అపరిచిత వ్యక్తులతో ఫోన్‌కాల్స్, వాట్సాప్, ఫేస్‌బుక్, చాటింగ్‌కు దూరంగా ఉండాలని, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. తమ వ్యక్తిగత, బ్యాంక్ అకౌంట్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దన్నారు. ఫోన్‌లలో పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు.

సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్ ద్వారా గాని, ఆన్లైన్ పోర్టల్ ద్వారా గాని ఫిర్యాదు చేయాలన్నారు.

అనంతరం మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి , యువత చెడు అలవాట్లవైపు ఆకర్షణ పడితే వచ్చే నష్టాలు, కుటుంబీకులు పొందే దుఃఖాలు వివరిస్తూ చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు.ఏఈ అవగాహన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ (మహిళా పోలీస్ స్టేషన్) కె. మంగాదేవి దేవి , సబ్ ఇన్స్పెక్టర్ (శక్తి టీం) అమీనా బేగం , జిల్లా సైబర్ ల్యాబ్ సిబ్బంది వై. సురేష్ , సుమారు 300 మంది విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 11 కేజీల గంజాయి స్వాధీనం బి ముగ్గురు అరెస్టు

**గోకవరం, పెన్ పవర్, అక్టోబరు 10 :** శుక్రవారం గోకవరం పోలీసులు స్కూటీపై తరలిస్తున్న 11 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు కోరుకొండ సిఐ సత్యం కిషోర్ తెలిపారు.స్థానిక పోలీసు స్టేషన్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐ తెలిపిన కేసు వివరాలు ఇలా ఉన్నాయి.. స్థానిక పోలీసులు వాహన తనిఖీల్లో భాగంగా ఠాణా సెంటర్ వద్ద ముగ్గురు వ్యక్తులు స్కూటీపై ప్రయాణిస్తుండగా అనుమానంతో ఆపి తనిఖీచేసి వారివద్ద నున్న 11 గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.స్కూటీపై గంజాయి తరలిస్తున్న రాజమహేంద్రవరంకు చెందిన చింతల మురారి, సూరి హేమంత్,దూలపల్లినాని అనే ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండుకు తెరదించారు.ప్రజలు ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాల కారణంగా వారి భవిష్యత్తు నాశనం కావడం చూస్తున్నామని అందుకే యువత వీటికి దూరంగా ఉండాలని సిఐ సత్యం కిషోర్ హెచ్చరించారు.

# విద్యుత్ కంచెలకు బలైపోతున్న మూగజీవాలు, మనుషులు





◆ తెలిసినా పట్టించుకోని సంబంధిత అధికారులు

వై రామవరం, పెన్ పవర్, అక్టోబర్ 10 : వ్యవసాయ సీజన్లో చేలకు రక్షణగా ఏర్పాటు చేసే విద్యుత్ కంచెలో మూగజీవాలతోపాటు, మనుషులు కూడా మరణిస్తున్న సంఘటనలు మండలంలో చోటు చేసుకుంటున్నాయని పలువురు అంటున్నారు.

పంటలను రక్షించేందుకు రైతులు సోలార్ కంచెలను ఉపయోగిస్తున్నారని అంటున్నారు. ప్రస్తుతం ఈ కంచెలు పగలు సోలార్ తోనే ఉంటున్నాయని, రాత్రులు విద్యుత్ కంచెలుగా రూపాంతరం చెందుతున్నాయని అంటున్నారు. ఆహార సేకరణ కోసం రాత్రులు సంచరించే అడవి జంతువులు ఈ విద్యుత్ కంచెలకు బలైపోతున్నాయని పలువురు అంటున్నారు. కొన్ని సందర్భాలలో మనుషులు కూడా వీటి బారిన పడుతున్నారని తెలిపారు. గత సంవత్సరం దేవరమడుగు గ్రామంలో విద్యుత్ కంచె లో పడి గిరిజన యువకుడు మరణించిన సంగతి తెలిసిందే. ఈ సంవత్సరంలో కూడా ప్రస్తుత వ్యవసాయ సీజన్లో పలుచోట్ల అడవి పందులు మరణించాయని తెలిపారు. అదేవిధంగా వారం రోజుల క్రితం విద్యుత్ కంచె లో పడి యువకుడు మరణించినట్లు విశ్వసనీయ వర్గాలు కథనం మేరకు తెలుస్తుంది. గ్రామస్తులు ఏకమై విషయాన్ని బయటికి రాకుండా చేశారని పలువురు అంటున్నారు. ప్రతి పంచాయతీలో సచివాలయం వ్యవస్థ ఉందని, ఇటువంటి సంఘటనలను బయటకు రాకుండా కప్పి పుచ్చుతున్నారని అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వ్యవసాయ సీజన్లో ఉపయోగించే విద్యుత్ కంచెలను నిర్మూలించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## విద్యార్థులలో అభ్యాసన ఫలితాలు మెరుగుపరచాలి





జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ రావు

వై రామవరం, పెన్ పవర్,అక్టోబర్ 10: ప్రాథమిక స్థాయి విద్యార్థులలో అభ్యసనా ఫలితాలు మెరుగుపరిచే విధంగా విద్యాబోధన ఉండాలని అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ రావు తెలిపారు.

మండలంలోని పనసల పాలెం క్లస్టర్లో రెండవ దఫా టర్ల్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యార్థులలో అభ్యసనా ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని తెలిపారు. అదేవిధంగా పదవ తరగతి ఫలితాలలో కూడా నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. టర్ల్ శిక్షణా కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 జోగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పలనాయుడు, డిఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్ట్ పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే





జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 10 :ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మీయ స్వప్నం పోలవరం ప్రాజెక్టు అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శుక్రవారం పోలవరం ప్రాజెక్టు జరుగుతున్న నిర్మాణ పనులు పురోగతిని ఏలూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్ తో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఎంతో కీలకమైనదని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్మాణ పనులు పర్యవేక్షణ చేస్తుందని అన్నారు. త్వరలోనే ప్రాజెక్టు లాభాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. పనులు నాణ్యత, వేగం, సాంకేతిక అంశాలపై ఇంజనీర్లకు ఎమ్మెల్యే బాలరాజు సూచనలు చేశారు.

## సూపర్ సేవింగ్స్ తో ప్రజలకు మేలు

రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 10: రాజమహేంద్రవరం వాణిజ్య పన్నుల శాఖ వారి ఆధ్వర్యంలో సీతానగరం మండలంలోని చిన కొండేపూడి గ్రామంలో శుక్రవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం అపర్ణ ఏజెన్సీ నందు ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హాజరై ప్రజల సేవ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రూపాయి ఆదాయాన్ని ప్రజల అవసరాలకు వినియోగించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం జీఎస్టీ ద్వారా సమకూరుతున్న ఆదాయాన్ని ప్రజల సంక్షేమానికి మలచడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ వలన ఎలక్ట్రికల్ వైద్య పరికరాలు మందులపై జీఎస్టీ రేట్లు బాగా తగ్గాయని ఆరోగ్య భీమా కి కూడా జీఎస్టీ వలన ఆదా కలిగిందని ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మందులపై కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ వలన మధ్యతరగతి కుటుంబాలకు నిరుపేద కుటుంబాలకు ఎక్కువ ప్రయోజనం కలిగిందని అన్నారు. గ్రామస్తులతో మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం.భారతి, సొసైటీ చైర్మన్ మట్టా వెంకటేశ్వరరావు, గడగొట్టి ప్రశాంత్ కుమార్, దాసరి రమేష్, గెద్దాడ త్రిమూర్తులు, బాలయోగి, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు,

## తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి



ముగిసిన జాతీయ తపాలా వారోత్సవాలు

గంగవరం, పెన్ పవర్ ,అక్టోబర్ 10: కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ని తపాలా శాఖ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గంగవరం సబ్ పోస్ట్ మాస్టర్ మోహన్ శివప్రసాద్ సూచించారు .వారం రోజులపాటు స్థానిక ఉప తపాలా అధికారి (సబ్ పోస్ట్ మాస్టర్) మోహన్ శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ తపాలా వారోత్సవాలు ఘనంగా ముగిశాయి.దీనిలో భాగంగా శుక్రవారం సబ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఆవరణలో వినియోగదారుల దినోత్సవం (కస్టమర్ డే) నిర్వహించారు.ఈ సందర్భంగా పోస్ట్ మాస్టర్ మోహన్ శివప్రసాద్ మాట్లాడుతూ తపాలా సేవలను వినియోగదారులకు సమర్ధవంతంగా అందిస్తున్నట్లు తెలిపారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో అందించే బీమా, పొదుపు పథకాలు గురించి వినియోగదారులకు వివరించారు.తపాలా సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన వినియోగదారులను సూచించారు.ప్రజలు కూడా తపాలా సిబ్బంది అందిస్తున్న సేవల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

అదే విధంగా ప్రజలు సబ్ పోస్ట్ మాస్టర్ కి పోస్టాఫీస్ అందిస్తున్న సేవలపై తమ అభిప్రాయాలు (ఫీడ్‌బ్యాక్) లేఖ రూపంలోఅందజేశారు.

ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది శ్రీను, గణేష్, బాబీ, శ్రీదేవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 14న ఏపీఎస్ఈబీ ఉద్యోగుల సహకార పరపతి సంఘం సమావేశం

గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 10:ఏపీఎస్ఈబీ (ఆంధ్రప్రదేశ్ పవర్ సిటీ ఎలక్ట్రిసిటీ బోర్డు) ఉద్యోగుల సహకార పరపతి సంఘం సమావేశం ఈ నెల 14న గాజువాకలోని సంఘం కార్యాలయంలో నిర్వహించబడనుంది.సహకార పరపతి సంఘం కార్యదర్శి ఎం.వాసుదేవరావు ఈ అంశాన్ని ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తూ, ఈ సమావేశం ప్రత్యేకంగా మహాజన సభగా జరుగుతుందని తెలిపారు.ఈ సభకు సహకార పరపతి సంఘం అధ్యక్షుడు పి.ఈశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్న అన్ని విద్యుత్తు ఉద్యోగులు ఈ మహాజన సభకు హాజరుకావాలని ఎం.వాసుదేవరావు గారు అభ్యర్థించారు.ఈ సమావేశం, విద్యుత్తు ఉద్యోగుల సమస్యలు, వారి సంక్షేమం మరియు సంఘాల పనితీరును అభివృద్ధి చేసేందుకు కీలకమైనదిగా భావిస్తున్నారు.

## కూటమి ప్రభుత్వంలో పురోభివృద్ధి దిశగా విద్యావ్యవస్థ - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





రావులపాలెం, పెన్ పవర్ అక్టోబర్ 10:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా రంగం పురోభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం రావులపాలెం ప్రభుత్వ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై భోజన నాణ్యత, గుడ్డు వడ్డింపు వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థినులు మాట్లాడుతూ

గత ప్రభుత్వ కాలంలో భోజనం నాణ్యత తక్కువగా ఉండేది. ప్రస్తుతం సన్నబియ్యంతో రుచికరమైన భోజనం, వారానికి ఆరు రోజులు గుడ్డు అందుతోంది,"

అని తెలిపారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తోంది. మంత్రి నారా లోకేష్ కృషి వల్ల పాఠశాలల్లో సౌకర్యాలు, నాణ్యత గణనీయంగా మెరుగుపడ్డాయి,"

అని అన్నారు.

ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని సందర్శించి రూ.17.3 లక్షల వ్యయంతో చేపట్టిన మరమ్మతు, నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. వసతి గృహంలోని గదులు, బాత్‌రూములు తదితర సౌకర్యాలను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి ప్రసాద్, జక్కంపూడి బాలాజీ, కోట సోమేశ్, నందం సత్యనారాయణ, పసుపులేటి రాధాకృష్ణ, సరిపెల్ల శ్రీనివాసరాజు, బొంతు రాంబాబు, సాధనాల శ్రీను తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కోరుకొండ సూపర్ జి ఎస్ టి - సూపర్ సేవింగ్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం...

ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..



కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 10: కోరుకొండ గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం శుక్రవారం ఉదయం అపర్ణ ఏజెన్సీ ఎలక్ట్రానిక్స్ ఎగ్జిబిషన్ కి ముఖ్య అతిధిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసిన రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ జి ఎస్ టీ తగ్గింపు వల్ల ప్రజలకు లబ్ది చేకూరుతుందని తెలిపారు.జీఎస్టీ 2.%టా% ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలకి15,000 ఆదా అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,జనసేన, తెలుగుదేశం,బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ వంటి జన్యు వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించాలి

◆ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె. వెంకటేశ్వరరావు



రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్, 10 :జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఆర్ట్స్ కాలేజీ సమీపంలో ఉన్న ఎస్టీ బాలికల బాలుర వసతిగృహాలలో శుక్రవారం సికిల్ సెల్ రాపిడ్ పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె. వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ బాలికల వసతిగృహంలోని మొత్తం 391 మంది విద్యార్థుల్లో 281 మందికి పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం అందుబాటులో ఉన్న 70 మందికి పరీక్షలు చేపట్టారు. ఎస్టీ బాలుర వసతిగృహంలో 345 మందిలో 260 మందికి పరీక్షలు జరగగా, అందుబాటులో ఉన్న 35 మందికి సికిల్ సెల్ రాపిడ్ పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులలో వెక్టర్ బోర్న్ వ్యాధులు, పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం వంటి అంశాలపై ఆరోగ్య విద్యా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, సికిల్ సెల్ వ్యాధి వంటి జన్యు వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించవచ్చునన్నారు. జిల్లాలోని ఎస్టీ వసతిగృహాలు, పాఠశాలలు, కాలేజీలలో ఈ కార్యక్రమాలు దశలవారీగా కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూహ్య , ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ షమ్మీ కుమార్, డిప్యూటీ డెమో ఎన్.ఆర్.పి.ఎస్ సత్యకుమార్, డిస్ట్రిక్ట్ ఎపిడమలజిస్ట్ డాక్టర్ సుధీర్, ఎ.ఎం.ఓ అర్జున్, శ్రీనివాసరావు, జాన్సన్ రాజు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిషోర్ వికాసం లో భాగంగా బాలికలకు శిక్షణా కార్యక్రమం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 10:** జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలం లో గల అంగన్వాడి స్కూల్స్ నందు బాలికలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారిని టి డి ఆర్ పద్మావతి ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో బాలికలకు
ఆటలు, వ్యాసరచనపోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన వారిని సచివాలయానికి ఇద్దరు చొప్పున ఎంపిక చేశారు.
ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, యన్.కన్నబాబు, జి.నాగరాజు, టి.వెంకటేశ్వరరావు, ఎం. శామ్యూల్, సెక్టార్ సూపర్వైజర్ సూర్య కుమారి,ఐసిడిఎస్ టీచర్ యస్.ఎల్.వి నాగమణి, పి.అనంత,ఎస్.అమ్మాజీ,పి. చంద్రావతి, కె.బుజ్జమ్మ, కె. జ్యోతి, స్కూల్ టీచర్స్, మహిళా సంరక్షణ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా నూతన జేసీగా అపూర్వ భరత్ నియామకం



**కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 10:**కాకినాడ జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా అపూర్వ భరత్ నియమితులయ్యారు.ప్రస్తుతం కాకినాడ జిల్లా జేసీగా విధులు నిర్వర్తిస్తున్న రాహుల్ మీనా రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ప్రస్తుతం ఎటపాక సబ్ కలెక్టర్‌గా పనిచేస్తున్న అపూర్వ భరత్‌ను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.తాజా నియామకంతో అపూర్వ భరత్ త్వరలో కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# గిరిజన బాలికల త్రాగునీటి సమస్యను తీర్చిన ఎస్ఎఫ్ఎన్ టి వ్యవస్థాపకులు రామ్ కుమార్



**కూనవరం,పెన్ పవర్,అక్టోబర్ 10.**మండలంలోని నర్సింగ్‌పేట ప్రభుత్వ గిరిజన ఆశ్రమ హైస్కూల్ బాలికలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వరదల సమయంలో నీటి సరఫరా ఆగిపోవడం,విద్యుత్ అంతరాయ సమస్య వలన తాగునీటి బోరు పనిచేయకపోవడం మూలంగా విద్యార్థినులకు తాగునీటి కొరత ఏర్పడటం గమనార్హం.
పాఠశాల హెచ్ఎం,ఎంఈఓ ద్వారా గిరిజన బాలికలు త్రాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న సమారిటన్స్ ఫర్ ద నేషన్ (ఎస్ ఎఫ్ఎన్ టి) సంస్థ మరియు వీ కేర్ సంస్థ ప్రాజెక్ట్ సుజల ద్వారా 2 లక్షల వ్యయంతో రెండు నీటి హెడ్ ట్యాంకులు మరియు ఒక హ్యాండ్ బోరువెల్ ఏర్పాటు చేశారు.ఎస్ ఎఫ్ ఎన్ టి వ్యవస్థాపకులు రామ్ కుమార్ సమక్షంలో శుక్రవారం నాడు వాలంటీర్లు,పాఠశాల ఉపాధ్యాయులు, మేనేజ్‌మెంట్ మరియు విద్యార్థినులు కలిసి ఘనంగా ప్రారంభించారు.త్రాగునీటి సమస్యను పరిష్కరించడంతో స్కూల్ అధ్యాపకులు, విద్యార్థినిలు సంతోషం వ్యక్తం చేశారు.

# టీడీపీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే ముప్పిడి



**కొవ్వూరు, పెన్ పవర్, అక్టోబర్ 10:**కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొవ్వూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కి 11 వినతి పత్రాలను అందించారు. రెవెన్యూ, పింఛన్లు తదితర పత్రాలను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమస్యలపై స్పందించి, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి, సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి టుమెన్ కమిటీ సభ్యులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సంక్షేమ పథకాలపై అవగాహన పెంచి, లబ్ధి ఎక్కువ మందికి చేరేలా చూడాలి





## ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

**కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 10:**కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి, మరింత మందికి లబ్ధి చేకూరే విధంగా అధికారులు కృషి చేయాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు, దిశా కమిటీ చైర్‌పర్సన్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సూచించారు.శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో దిశా (జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ) సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు దిశా మెంబర్ సెక్రటరీ షణ్మోహన్, ఎమ్మెల్సీలు కర్రీ పద్మశ్రీ, వీరభద్ర రాజశేఖర్, ట్రెయినీ కలెక్టర్ మనీషా, ఎంపీపీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, దిశా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల సమన్వయం, పర్యవేక్షణకు దిశా కమిటీ ఏర్పాటైందని వివరించారు. అనంతరం పీఎంఈజీపీ, ముద్రా, పీఎంఎంవై, జాతీయ ఆరోగ్య పథకం, జనని సురక్ష యోజన, మాతృ వందన, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం, పింఛన్లు, అంగన్వాడీ సేవలు, మిషన్ శక్తి, బేటీ బచావో బేటీ పడావో, పశుసంవర్ధక పథకాలు, పీఎం కిసాన్, పీఎం విశ్వకర్మ, ఫసల్ భీమా యోజన, స్మార్ట్ సిటీ పనులు వంటి అంశాలపై సమీక్ష జరిగింది.
ఈ సందర్భంగా ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "జిల్లాలో ఉన్న పరిశ్రమలకు అవసరమైన స్కిల్స్ ఉన్న వ్యక్తుల వివరాలు సేకరించి, 15 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలి. అలాగే జిల్లాకు ఉపయోగపడే కేంద్ర పథకాల ప్రతిపాదనలు కూడా సిద్ధం చేయాలి," అని అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి కేంద్ర పథకాలను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచేందుకు తాను కృషి చేస్తానని ఎంపీ తెలిపారు. జిల్లాలోని ప్రధాన సమస్యలను రానున్న పార్లమెంట్ సమావేశంలో కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, "దిశా కమిటీ సూచనల మేరకు అధికారులు ప్రాధాన్యతా క్రమంలో చర్యలు తీసుకోవాలి. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నాం" అన్నారు.ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ మాట్లాడుతూ, "కేంద్ర పథకాలు సక్రమంగా అమలయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలి. అమలులో లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దాలి," అని సూచించారు.ఎమ్మెల్సీ వీరభద్ర రాజశేఖర్ మాట్లాడుతూ, "రాష్ట్ర పథకాలతో పాటు కేంద్ర పథకాలను కూడా సమర్థంగా వినియోగించి యువతకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలు అందించాలి," అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రజాపరిషత్ సీఈఓ వీవీవీఎస్. లక్ష్మణరావు, ఏవో ఎం. బుజ్జిబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రూరల్ మండలంలో 23 మందికి రూ .13 లక్షల సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్, 10 :**వైద్య ఖర్చులు భారమైన పేదవారికి కొండంత భరోసాగా సీఎం సహాయనిది అందుతుందని, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం ధవలేశ్వరం గ్రామానికి చెందిన సొంది ఇందిరాకు రూ . 33,147 నీలాపు మంజులాకు 51,310, మానేపల్లి రాఘవేంద్రకు 25,773/-, కామిడీ లక్ష్మికి 35,000-, బొమ్మూరు గ్రామానికి చెందిన వాసంశెట్టి మారయ్యకు 36,300, చింతలపూడి వెంకటలక్ష్మికు 25,166, ఓలి శ్రీనివాస్ కు 36,084, హుకుంపేట గ్రామానికి చెందిన వెంచలపు గంగకు 61,700, కాతేరు గ్రామానికి చెందిన దొండపాటి రాజ్యలక్ష్మికి 36,192, దుక్కిపాటి వరప్రసాద్ కు 26,500, సంపత్ స్వామినాథకు 48,184, నడిపల్లి ధనలక్ష్మి అంజలికి 28,400, చింతా లక్ష్మికి 25,000, పెదపూడి తాతారావుకు 1,16,274, కొంతమూరు గ్రామానికి చెందిన సుంకర చందు బాబుకు 1,70,089, కొవ్వాడ సత్యనారాయణకు 60,524, నెక్కంటి రంగారావుకు 1,40,171/-, పిడుంగోయ్యి గ్రామానికి చెందిన గోదాడ రాంబాబుకు 37,205, ప్రగడ నవీన్ కు 51,084, సాటిలైట్ సిటీ గ్రామానికి చెందిన ఎం.ఝాన్సీ భవానికి 44, 729, తొర్రేడు గ్రామానికి చెందిన గోశాల శ్రీనివాస్ కు 38,727, దండమూడి వీరావతికి 45,437, మల్లిన గంగాభవానికి 1,30,000/- మొత్తం రూరల్ మండలంలో 23 మంది లబ్ధిదారులకు 13,02,996/- లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ, ఆర్థిక ఒడిదుడుకులతో ఇబ్బంది పడుతున్న, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎన్నో కుటుంబాలను ఆదుకుంటున్నారని అన్నారు.ఇంత వరకు రూరల్ నియోజకవర్గంలో 212 మంది లబ్ధిదారులకు రూ .2.5 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, మండల తెదేపా అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందురి అప్పారావు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, తలారి మూర్తి, పుక్కళ్ళ రాజు, సావాడ శ్రీనివాసరెడ్డి, ఆళ్ల ఆనందరావు, వర్రె రాజేష్, గుర్రాల వెంకట్రావు, ఒంటెద్దు స్వామి, ఎస్.శివాజీ, ఉండవెల్లి బంగార్రాజు, షేక్ కాసిం, బొప్పన నాగేశ్వరరావు, భీమరశెట్టి రమేష్, మార్ని దొరబ్బాయి, ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# వి ఓ ఏ సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం చేస్తాం...



**కూనవరం,పెన్ పవర్,అక్టోబర్ 10.**మండలంలోని టేకులబోరు గ్రామంలో సాయి ప్రశాంతి డిగ్రీ కాలేజ్ నందు సిఐటియు ఆధ్వర్యంలో బీసిఐటియు ఆధ్వర్యంలో వి ఓ ఏ ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కూనవరం మండల వెలుగు యానిమేటెర్ యూనియన్ నూతన కమిటీ 12 మందితో ఎన్నుకున్నారు.అధ్యక్ష, కార్యదర్శులుగా తలగాని మణి,తులసి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పాయం సీతారామయ్య మాట్లాడుతూ లైవ్ మీటింగ్లను నిలుపుదల చేయాలని కోరారు.యూనిఫాంలను ఇచ్చి కనీస వేతనాలు ఇవ్వాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.వి ఓ ఏలు చేస్తున్న ఈ పోరాటానికి సిఐటియు ఎప్పుడు మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వి ఓ ఏ లపై పని భారాన్ని తగ్గించి రాజకీయ వేధింపులు ఆపాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల వి ఓ ఏ లు పాల్గొన్నారు.

# టర్ల్ శిక్షణ కార్యక్రమును పరిశీలించిన ఎంఈఓ 1



**వై రామవరం, పెన్ పవర్,అక్టోబర్ 10 :** మండలంలోని పనసల పాలెం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న టర్ల్ రెండవ దఫా, రెండవ రోజు శిక్షణా కార్యక్రమును మండల విద్యాశాఖ అధికారి కే.తాతబ్బాయి దొర శుక్రవారం సందర్శించారు.
విద్యార్థులలో అభ్యసన ఫలితాలు మెరుగుపరచుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులకు తెలుగు, లెక్కలపై అభ్యసన ఫలితాలు సాధించాలన్నారు. ఉపాధ్యాయుల కృషితోనే విద్యార్థులలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ 2 జోగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ అప్పలనాయుడు, డిఆర్పీలు లక్ష్మణ్ రెడ్డి, రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్. అన్నవరం గ్రామంలో 25 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎంపీ సానా సతీష్ బాబు శంకుస్థాపన



**కాకినాడ/తుని, పెన్ పవర్, అక్టోబర్ 10:**తుని నియోజకవర్గంలోని ఎస్. అన్నవరం గ్రామంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తన ఎంపీ నిధుల నుండి రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న శ్రీ వీరాంజనేయ పాత గోనె సంచల రిపేర్ కార్మికుల సంఘంకమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో తుని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీమతి యనమల దివ్య గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్యే యనమల దివ్యలు కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు.తరువాత జరిగిన బహిరంగ సభలో ఛాంబర్ మాజీ అధ్యక్షులు నరిసే శివాజీ, చోడిశెట్టి త్రిమూర్తులు స్వామిలు మాట్లాడుతూ, గ్రామంలోని రుద్రభూమి అభివృద్ధికి ఎంపీ గ్రాంట్ నుండి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ, "ఎంపీ గ్రాంట్ నిధులను యువత స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు వినియోగిస్తున్నాను. అయితే రుద్రభూమి అభివృద్ధికి నా సానా సతీష్ ఫౌండేషన్ నిధుల నుండి సహాయం అందిస్తాను" అని ప్రకటించారు.అలాగే వందే భారత్ రైలుకు తుని స్టేషన్‌లో హాల్ట్ కల్పించే దిశగా కృషి చేస్తున్నాను అని ఎంపీ తెలిపారు. ఆయన ప్రకటనతో సభ చప్పట్లతో మార్మోగింది.ఈ సందర్భంగా శ్రీ వీరాంజనేయ పాత గోనె సంచల రిపేర్ వర్క్స్ కార్మికుల సంఘం అధ్యక్షులు కొత్తూరు నాగు, ఉపాధ్యక్షులు చిక్కాల రమణ, కార్యదర్శి వీరబాబు, కోశాధికారి ప్రసాద్ కుమార్, జాయింట్ కోశాధికారి వీరబాబు ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్యే యనమల దివ్యలను ఘనంగా సత్కరించారు.తరువాత సానా సతీష్ బాబు, యనమల దివ్యలు ఎస్. అన్నవరం గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎంపీ నిధుల కేటాయింపుతో సొసైటీ అధ్యక్షులు పోలిశెట్టి రామలింగేశ్వరరావు, అప్పన్న రమేష్, బోడల జమీల్, చోడిశెట్టి గణేష్, వంగలపూడి వంశీ, వంగలపూడి నాగేంద్ర తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ స్థలాలను కబ్జాదారుల నుండి కాపాడాలి



◆ జిల్లా కలెక్టర్ ను కోరిన సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ అక్టోబర్ 10 :** తాడితోట బైపాస్ రోడ్డు లో మున్సిపల్ స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు కోరారు. శుక్రవారం స్థానిక బొమ్మూరు కలెక్టర్ కార్యాలయంలో ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ అన్ని సమస్యలు సావధానంగా విని సానుకూలంగా స్పందించారు. త్వరలోనే రాజమండ్రి కు మున్సిపల్ కమిషనర్ వస్తున్నారని ఆయన దృష్టి కూడా ఈ సమస్యలు తేవాలని ఆమె కోరారు.

జిల్లాలో ఎన్నో సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని , సమగ్ర అభివృద్ధి లేక జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు లేక వలసలు పోతున్నారని, అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రాజమండ్రిలో ఖాళీగా ఉన్న మున్సిపల్ స్థలాలను అధికార పార్టీ అండదండలతో కబ్జాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. బైపాస్ రోడ్డు తాడితోట లో చేనేత వస్త్రాలయం పక్కన ఖరీదైన 150 గజాల స్థలాన్ని కంచి వేచి కబ్జా వేశారని , ఇన్నీస్ పేటలో 100 గజాలను, ఆనంద నగర్ లో 200 గజాల స్థలాలను కబ్జాలు చేస్తు న్నారని , వీటిని వెంటనే అరికట్టాలని ఆయన కోరారు. గోదావరి పుష్కరాలు నేపథ్యంలో రాజమండ్రి గోదావరి రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేయాలని ట్రైన్లు , సూపర్ ఫాస్ట్ లు ఆపాలని కోరారు. శ్యామల నగర్ లో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ వల్ల ట్రాఫిక్ ఇబ్బందిగా ఉందని పేర్కొన్నారు. క్వారీ, కొంతమూరు ఏరియాలో మరో ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మించాలని ట్రాఫిక్ ను సరిదిద్దాలని మధు కోరారు. ఇళ్ల స్థలాల హామీలు అమలు చేయడం లేదని, మున్సిపల్ కార్మికులకు ఆవలో భూమిని కేటాయించాలని లేనిపక్షంలో సిపిఐ భూ పోరాటం చేసి ఆక్రమించుకుంటామని ఆయన తెలిపారు

జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు రెడ్డి రమణ, ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి దుర్గమ్మ , కాకి సరదా పి పోలమ్మ బంగారు గిరి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి శుక్రవారం జరుగుతున్న ప్రజాదర్బర్‌కు విశేష స్పందన



**కాకినాడ రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 10:**సామర్లకోట మండలం కొప్పవరం గ్రామంలోని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం లో ప్రతి శుక్రవారం జరుగుతున్న ప్రజాదర్బర్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది.శుక్రవారం 25వ వారం ప్రజాదర్బర్ కార్యక్రమం మేకా లక్ష్మణమూర్తి నేతృత్వంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలజ కార్పొరేషన్ డైరెక్టర్ డా. చప్పిడి వెంకటేశ్వరరావు, నాయకులు ఆనంద్ న్యూటన్, గింజాల శ్రీనివాస్, జిన్నూరి బాజ్జీ, అవసరాల హరిల్లు, డిఆర్యూసిసి సభ్యులు ముత్యాల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాదర్బర్‌కు హాజరైన అర్జీదారుల నుండి మొత్తం 24 అర్జీలు స్వీకరించగా, వాటిలో 14 అర్జీలను తక్షణమే సంబంధిత శాఖాధికారులతో మాట్లాడి పరిష్కరించారు. పింఛన్, ఉపాధి, సిఎం రిలీఫ్ ఫండ్, రేషన్ కార్డులు, డ్రైనేజీ నిర్మాణం వంటి అంశాలపై ఎక్కువగా అర్జీలు అందాయి.

ఈ సందర్భంగా కార్యాలయ ఇన్‌ఛార్జ్ మేకా లక్ష్మణమూర్తి, నాయకులు ఆనంద్ న్యూటన్ మాట్లాడుతూ"ప్రజాదర్బర్‌లో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. కాకినాడ జిల్లా నలుమూలల నుండి ప్రజలు విశ్వాసంతో ప్రజాదర్బర్‌కు వస్తున్నారు" అని తెలిపారు.కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది కొండబాబు, రాజేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణల తో సామాన్య ప్రజలకు ఆర్థిక లబ్ధి




◆ జేసీ వై. మేఘా స్వరూప్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 10** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ సంస్కరణల వల్ల వినియోగ వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని, ప్రజలకు ఈ లాభాలు ప్రత్యక్షంగా చేరేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని
జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్‌అన్నారు. వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ధర్మం చర కమ్యూనిటీ హాల్లో శుక్రవారం నిర్వహించారు. జిల్లా స్థాయి ఎలక్ట్రానిక్ ఎగ్జిబిషన్%–%2025 ను జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ (సేల్స్ ట్యాక్స్) ఎం. సుధాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎస్టీ నోడల్ అధికారి జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ మాట్లాడుతూ, సూపర్ జీఎస్టీ %–% సూపర్ సేవింగ్స్" ప్రచారం ద్వారా ప్రజలలో అవగాహన పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. టీవీలు, ఏసీలు, మిక్సీలు, వాషింగ్ మిషన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులపై జీఎస్టీ తగ్గింపుతో వినియోగదారులకు రూ. 5 వేల నుండి రూ. 15 వేల వరకు లబ్ధి చేకూరుతోందని తెలిపారు. జీఎస్టీ తగ్గింపు వల్ల పేద, మధ్యతరగతి వర్గాల కుటుంబాలకు ఆర్థిక లాభం కలుగుతోందని చెప్పారు.

జీఎస్టీ హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ప్రత్యక్ష సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మండల, గ్రామ స్థాయిల్లో కూడా జీఎస్టీ అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ ఎం. సుధాకర్ రావు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన ఉద్దేశ్యం సూపర్ జీఎస్టీ %–% సూపర్ సేవింగ్స్" ఫలాలు వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడనన్నారు. ఈ కార్యక్రమం శనివారం కూడా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ టీవీ. నాగేశ్వర రావు, జీఎస్టీ ఆఫీసర్ హుస్సేన్ షరీఫ్, డిప్యూటీ ఏసీ కే. సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను బోధనలో చూపాలి





ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు

**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 10:**ఉపాధ్యాయులు టి ఏ ఆర్ ఎల్ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో విధిగా అమలు చేయాలని ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు సూచించారు. స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న టి ఏ ఆర్ ఎల్ రెండో విడత శిక్షణ తరగతులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలుగు ఇంగ్లీష్ గణితం సబ్జెక్టులపై విద్యార్థులకు ఎక్కువ మక్కువ ఉండే విధంగా బోధన జరగాలన్నారు. సహాయ గిరిజన సంక్షేమ అధికారి కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల అంటే భయపడకుండా పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 మల్లేశ్వరరావు, సీఆర్పీ వరప్రసాద్, డిఆర్పీలు రఘు బాబు దొర, రామచంద్రారెడ్డి, వెంకన్న దొర ,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపాలెంలోబాలికల సెలక్షన్స్ టోర్నమెంట్ ప్రారంభం





**కాజులూరు, పెన్ పవర్, అక్టోబర్ 10:**కాజులూరు మండలంలో జూనియర్ ,సీనియర్ స్థాయి ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) బాలికల సెలక్షన్స్ మరియు టోర్నమెంట్ గొల్లపాలెం జెడ్పీ హై స్కూల్లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల జిహెచ్ఎం సుశీలా మణి ప్రారంభించారు. బాలికల క్రీడల ప్రాధాన్యతను పరిగణనలోకి తీసుకుని వేదికపై పాఠశాల మహిళాఉపాధ్యాయులు, మహిళా పీడీలు ఆహ్వానించ బడ్డారు.మండలంలోని 9 ఉన్నత పాఠశాలల నుండి సుమారు 150 మంది బాలికలు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారిణీలు వచ్చే వారం కాకినాడలో జరుగనున్న డివిజన్ స్థాయి సెలక్షన్‌లలో పాల్గొన బోతున్నట్లు మండల స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ జి.సునీల్ కుమార్ తెలిపారు.కార్యక్రమంలో పీడీలు ఇమ్మాన్యేల్ రాజ్, ఆర్.అప్పారావు, టి .ఎన్. వి.ఆర్ .మూర్తి, జయ లక్ష్మి, ఎన్ .శ్రీను, జగదీశ్, రాజ్య లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు ధన లక్ష్మి, ప్రమీల, ప్రసాద్, గంగరాజు, భాను, దుర్గా రత్నం పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి




**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 10:**ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమ్యూనిటీ రివర్స్ పర్సన్ భూముల లక్ష్మి పీసా ఉపాధ్యక్షుడు శివరామకృష్ణ సూచించారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వారు గంగవరం లోని ఇంటింటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. నీటి నిలువలు ఉండడం వల్ల దోమలు ఎక్కువగా పెరిగిపోతాయని వీటివల్ల మలేరియా తదితర వ్యాధులు వ్యాప్తి చెందుతాయని అవగాహన కల్పించారు. ఇళ్లల్లో ఉండే తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా పంచాయతీ నుండి వచ్చే సిబ్బందికి అందజేయాలని సూచించారు.

# దీపావళి పండుగ ముందు ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ లో ఫైర్ క్రాకర్స్ యూనిట్లకు సీరియస్ తనిఖీలు






**కాకినాడ రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 10:**దీపావళి పండుగ సందర్భంగా ప్రజల భద్రతను పెంచే ఉద్దేశంతో, ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగానపల్లి, కొవ్వూరు గ్రామాల్లో ఫైర్ క్రాకర్స్ తయారీ యూనిట్లకు కఠిన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డీఎస్ చైతన్య కృష్ణ, ఎస్ఐ ఎం. వీరబాబు అధికారులు సమన్వయంతో చేపట్టారు.తనిఖీలలో ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, సేఫ్టీ కిట్స్, భద్రతా పరికరాలు సక్రమంగా ఉన్నాయా, అవి పనిచేస్తున్నాయా అని ప్రత్యేక పరిశీలన జరిగింది.అలాగే,యూనిట్లకు సూచనలు ఇవ్వబడ్డాయి: అనుమతి లేకుండా తయారీ చేయకూడదు, అనుభవజ్ఞులే పనిచేయాలి, విద్యుత్, మోటార్ పరికరాలను సురక్షితంగా ఉంచాలి, పిల్లలు మరియు మహిళలు పనిలో పాల్గొనరాదు, ఫస్ట్ ఎయిడ్ కిట్ సిద్ధంగా ఉంచాలి, ఎమర్జెన్సీ మార్గాలు ఖాళీగా ఉండాలి, పి పి ఇ తప్పనిసరిగా ఉపయోగించాలి. ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వ అనుమతి లేకుండా ఫైర్ క్రాకర్స్ తయారీ, నిల్వ లేదా విక్రయం చట్ట విరుద్ధం అని హెచ్చరించారు.ప్రజలు ఎటువంటి అక్రమ కార్యకలాపాలు
గమనించినట్లయితే,9440796555 లేదా 112 కు వెంటనే సమా చారం అందించాలని సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

# ఒక వ్యక్తి మృతికి కారణమైన ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్



**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 10:** సీతానగరం మండలంలోని ముని కూడలి గ్రామానికి చెందిన మురాల అనిల్ దేవా అనే వ్యక్తి ఇటీవల కాలంలో ఉరి వేసుకుని చనిపోవడంతో సదరు అనీల్ యొక్క అమ్మమ్మ సుభద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా సీతానగరం ఎస్సై డి. రామ్ కూమార్ 29వ తేదీన కేసు నమోదు చేసి మృతుడు అనిల్ దేవా యొక్క మృతదేహానికి మూడవ తేదీన కుటుంబ సభ్యుల సమక్షంలో శవపరీక్ష చేయించి సదరు కేసు నందు విచారణ చేసిన అనంతరం 108 లో బంధువులకు అప్పగించారు. కేసు విచారణలో చావుకు కారణమైన ముద్దాయిలు బొబ్బిలంక గ్రామానికి చెందిన కప్పల సతీష్, రాజమండ్రి గ్రామానికి చెందిన కాలుకు రస వరుణ్ చిన్న వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై డి. రామ్ కూమార్ మాట్లాడుతూ కేసు విచారణ కొనసాగుతున్నది అని ఇంకా ఎవరైనా వ్యక్తులు ఈ కేసులో ఉన్నట్లు నిర్ధారణ అయితే వారిని కూడా అరెస్టు చేస్తామని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు,

# ఆదిత్య హాస్పటల్ నందు గర్భిణీలకు ఉచితంగా స్కానింగ్



**గోకవరం, పెన్ పవర్, అక్టోబరు 10 :** స్థానిక ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ నందు ప్రతి శుక్రవారం గర్భిణీ స్త్రీలకు గ్రోత్ స్కానింగ్ ఉచితంగా చేయబడునని హాస్పిటల్ యాజమాన్యం తెలియజేసింది. గోకవరం పరిసర ప్రాంత ప్రజలు స్కానింగ్ కోసం ఇకపై రాజమహేంద్రవరం వెళ్ళే అవసరం ఉండదని అన్నారు. శుక్రవారం 69 మంది గర్భిణీ స్త్రీలకు గ్రోత్ స్కాన్ ఉచితంగా చేసినట్లు హాస్పిటల్ యాజమాన్యం తెలియజేసింది.

# హిందూ దేవాలయాల పరిరక్షణ కు దేవాదాయ శాఖ సహకారం అందించాలి

**– జిల్లా అధ్యక్షులు రవికుమార్ విజ్ఞప్తి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్, 10 :**జిల్లాలో హిందూ దేవాలయాల పరిరక్షణ కు దేవాదాయ అధికారులు తమ సమితికి సహాయ సహకారాలు అందించాలని

హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు రవికుమార్ విజ్ఞప్తి చేశారు. తూర్పుగోదావరి జిల్లా కొత్త కార్య వర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం తర్వాత సభ్యులు ఉమా మార్కండేయ స్వామి గుడిలో దైవాశీసులు తీసు కున్నారు .అనంతరం దేవాదాయ శాఖ ఉన్నత అధికారిని కలిసారు. 2012 నుండి తమ సంస్థ హిందూ దేవాలయాల పరిరక్షణ నిమిత్తం కార్యకలాపాలు కొనసాగిస్తుందని అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లాడి రుద్రయ్య పర్యవేక్షణలో తూర్పుగోదావరి జిల్లా కొత్త కమిటీ ఏర్పడిందన్నారు. అధికారులు తమ సభ్యుల జాబితాను వివిధ దేవాలయాలకు పంపించి తమ సమితి విధివిధానాలను తెలియపరచాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు సానుకూలంగా స్పందించారని తమ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మురళి, బమిడి పల్లి రమణ మూర్తి, పోతుల వేంకటేష్, జట్ల సురేష్, అట్లూరి కిషోర్, పవన్, సాయి కృష్ణ, సబ్బిశెట్టి రాంబాబు, చిరంజీవి, ఫణి, దుర్గా శక్తి మహిళలు,తదితరులు పాల్గొన్నారు.




# కామ్రేడ్ నాగటి నారాయణకు ఘన నివాళి

◆ యుటిఎఫ్ కూనవరం



**కూనవరం,పెన్ పవర్,అక్టోబర్ 10.**మండల కేంద్రంలోని విద్యా వనరులు కేంద్రంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ నాగటి నారాయణ తృతీయ వర్ధంతి సభను యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎ నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నారాయణ కు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ కూనవరం మండల ప్రధాన కార్యదర్శి పి కన్నారావు మాట్లాడుతూ అమరజీవి నారాయణ ప్రభుత్వ విద్య అభివృద్ధి కొరకు,ఉద్యోగ,ఉపాధ్యాయుల సంక్షేమ కోసం నిరంతరం పాటుపడిన ఉద్యమ కారుడని కొనియాడారు.ఎస్సీ,ఎస్టీ,డిసేబుల్ బ్యాక్ లాగ్ ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ కోసం 2002లో ఎంపికైన అన్ ట్రైన్డ్ అభ్యర్థులను మూడేళ్లలో శిక్షణ పొంది వస్తే అప్రెంటీస్ టీచర్ గా నియమిస్తామని ప్రభుత్వం విధించిన నిబంధనకు వ్యతిరేకంగా ఎంపికైన అభ్యర్థులను సమీకరించి యుటిఎఫ్ జిల్లా కమీటి ఆధ్వర్యంలో ఖమ్మంలో ప్రారంభించిన పోరాటాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి ఉదృతం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో మహతి,సత్యవతి,నాగ దుర్గ,సీత వీర్రాజు,మహేష్,రాంప్రసాద్,లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచండి

◆ వాసంశెట్టి సత్యం సూచన



**రామచంద్రపురం,పెన్ పవర్, అక్టోబర్ 10:**కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి ఇంటి వినియోగానికి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక చింతపల్లి సూరన్న నగరంలోని దానియేలు గృహానికి ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్ ను ప్రారంభిస్తూ, సత్యం ఈ పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషితో ప్రతి ఇంటికి విద్యుత్ అందించేందుకు ఉపయోగ పడుతుందని తెలిపారు.వారు ఒక కిలో వాట్‌కి రూ.30, రెండు కిలో వాట్‌కి రూ.50, మూడు కిలో వాట్‌కి రూ.78 సబ్సిడీ అందించబడుతు న్నదని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అదనపు సబ్సిడీని కూడా అందిస్తుందని వివరించారు. సోలార్ ప్యానెల్ ఇళ్లపై అమర్చడం వల్ల కాలుష్య నివారణలో కూడా సహకారం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం పలు వార్డులను పరిశీలించి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైన్లు నిర్మాణం కోసం నివేదిక సిద్ధం చేసి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు అందించనున్నారు. కార్యక్రమంలో ఎస్‌కెపీపీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, కవలా నానాజీ, కంచుమర్తి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# మూడు ముక్కలాటకు ముగింపు లేదా..?



**ఎటపాక ,పెన్ పవర్,అక్టోబర్ 10** :మూడు ముక్కలాట అనగానే మనకు గుర్తుకు వచ్చేది జూదం పేకాట. పేకాటను సరదా కోసం కొందరు ఆడితే , డబ్బు సంపాదనే ధ్యేయంగా మరికొందరు వ్యసనంగా మార్చుకొని ఆడుతున్నారు. ఆంధ్ర , తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన ఎటపాక మండలం ఇందుకు అడ్డాగా మారిందని బాహాటంగా చర్చ నడుస్తోంది. మండలంలోని రాయనిపేట ,గుండాల మధ్య నది పరివాహక ప్రాంతాల్లో తెలంగాణ ప్రాంతానికి చెందిన కొందరు ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారిని కలుపుకొని పేకాట యధేచ్ఛగా నడిపిస్తున్నారనే వార్తలు మండలంలో బలంగానే వినబడుతున్నాయి.ఉమ్మడి రాష్ట్రాల సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఎటపాక మండలంలోని పరిసర ప్రాంతాలను కేంద్ర బిందువుగా చేసుకొని ఆడుతున్న పేకాటలో భద్రాచలం,ఖమ్మం , పాల్వంచ , కొత్తగూడెం , మణుగూరు , జూలూరుపాడు తదితర ప్రాంతాలకు చెందిన జూదరుల వలన లక్షల్లో చేతులు మారుతున్నాయి. ప్రజలు ఈ పేకాటను అలవాటుగా మార్చుకొని తీవ్రంగా నష్టపోతున్నారన్న వాదనలు బలంగావినిపిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆంధ్ర ప్రాంతంలో పేకాట స్థావరాలు ఏర్పాటు చేసి కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరుపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ జూదాట వలన చాలా కుటుంబాలు నష్టపోతున్నరని మహిళలు ఆవేదన చెందుతున్నారు. ఇలా కొనసాగితే చాలా కుటుంబాలు రోడ్ల పాలయ్యేట్టుగా ఉన్నాయన్న ఆలోచనలు చాలా మందిలో రగిలిస్తున్నాయి.ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి పేకాట స్థావరాలపై నిఘా పెడితే కచ్చితంగా కట్టడి చేసే అవకాశం ఉందని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# 32 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కొట్టివేత.




**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 10:**గతంలో ఆలమూరు మండలం గుమ్మిలేరులో నమోదైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులో 32 మందిపై పెట్టిన అభియోగం రుజువు కాకపోవడంతో శుక్రవారం కేసును కొట్టివేస్తూ రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి తీర్పును వెల్లడించారు. 2017 అక్టోబర్ నెలలో ఆలమూరు మండలం గుమ్మిలేరులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో ఇరువర్గాల మధ్య వివాదం ఏర్పడడంతో ఇరువురు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అప్పటి ఎస్సై శేఖర్ బాబు విచారణ చేసి ఇరువర్గాలపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసుల్లో ఆరు నెలల క్రితమే ఒక వర్గానికి చెందిన కేసు కొట్టి వేయడం జరిగింది. మరో కేసులో గుమ్మిలేరుకు చెందిన 38 మందిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. దీనిలో ఆరుగురు మృతి చెందడంతో ఈ కేసులో 32 మంది మిగిలారు. గత ఎనిమిది సంవత్సరాలుగా వాయిదాలు జరుగుతూ ఉండగా శుక్రవారం పూర్తి విచారణ అనంతరం 32మందిపై పెట్టిన అభియోగం రుజువు కాకపోవడంతో కేసును కొట్టివేస్తూ రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి సాయి సునందతీర్పు వెల్లడించినట్లు ఈ కేసులో న్యాయవాదులుగా ఉన్న ఎస్ఎస్ ప్రకాష్ రావు, నామన సీతారాంలు తెలిపారు.

# కాకినాడలో ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**కాకినాడ, పెన్ పవర్,అక్టోబర్ 10:**కాకినాడ జగన్నాథపురం "సామా పబ్లిక్ స్కూల్" లో ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ ఉపయోగం, ఈవ్ టీసింగ్ మరియు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు, వీడియోల ద్వారా విద్యార్థులకు వివిధ రకాల ట్రాఫిక్ ప్రమాదాలు, మోటార్ సైకిల్స్ నడిపే క్రమంలో హెల్మెట్ తప్పనిసరి, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, ఆటోబస్ మరియు ఆటో ప్రయాణంలో భద్రతా నియమాలు, సీటు బెల్ట్, సడన్ డోర్ జాగ్రత్తలు వంటి అంశాలను వివరించారు.అదేవిధంగా సైబర్ నేరాలపై విద్యార్థులకు ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్స్, డిజిటల్ అరెస్టు, ఆన్లైన్ జాబ్స్ మోసాలు, అత్యవసర కాల్ నంబర్లు 112, 1930, 1972 ఉపయోగాలు గురించి వివరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్.రమేష్, ఎస్సై బి.శంకర రావు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ట్రాఫిక్ భద్రతా నియమాలు , సైబర్ నేరాలపై అవగాహన పెరిగేలా చేయడమే లక్ష్యంగా ఉంది.

# చిలకలపాడు, పెదపల్ల గ్రామకంఠం, వక్ఫ్ భూముల సమస్యలపై పరిశీలన



**ఆలమూరు, పెన్ పవర్,అక్టోబర్ 10:**ఈ ఏడాది ఫిబ్రవరి 11న మండలంలోని మడికి శివారు చిలకలపాడు, పెదపల్ల లకు చెందిన గ్రామ కంఠం, వక్ఫ్ భూమి సమస్యలు పరిష్కరించాలని పలువురు గ్రామస్తులు ఏకస్థులై రాజమహేంద్రవరం తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వక్ఫ్ బోర్డ్ ఆడిటర్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ షఫీవుల్లా, వక్ఫ్ బోర్డ్ మరో అధికారి షేక్ రసూల్ జానీలకు పూర్తి సమాచారంతో వినతి పత్రం అందజేసిన విషయం విధితమే. ఎట్టకేలకు దీనిపై స్పందించిన వక్ఫ్ బోర్డు ఆదేశాలు మేరకు శుక్రవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వక్ఫ్ బోర్డ్ ఆడిటర్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ షఫీవుల్లా, వక్ఫ్ బోర్డ్ మరో అధికారి షేక్ రసూల్ జానీలు విచ్చేసి భూ స్వభావాన్ని స్థానిక రెవెన్యూ, సర్వే అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మడికి రెవెన్యూ పరిధి చిలకలపాడు గ్రామకంఠం మొత్తం సర్వే నెంబరు 206/3 పూరా య. 8.88 సెంట్లుగా ఉందన్నారు. దాని ప్రకారం చూస్తే మొత్తం సర్వే నంబరులో య. 0.27 సెంట్లు స్మశాన వాటికకు సంబంధించిన వక్ఫ్ భూమి మాత్రమే ఉందన్నారు. ఈ చిలకలపాడు సమస్యతో పాటు పెదపల్ల సమస్యను సమాంతరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా చిలకలపాడు గ్రామకంఠం మొత్తం నుండి వక్ఫ్ భూమి సబ్ డివిజన్ చేసి, గ్రామస్తుల సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, రెవెన్యూ, సర్వే, వక్ఫ్ బోర్డ్ అధికారులు సంయుక్తంగా తెలిపారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయిందని, త్వరగా సమస్య పరిష్కరించి రిజిస్ట్రేషన్ల లావాదేవీల ప్రక్రియకు సుగమన మార్గాన్ని మాకు కల్పించాలని, గ్రామస్తులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దొండపాటి సుబ్బరాజు, పాలూరి సత్తిబాబు, కొత్తపల్లి బుజ్జి, చెక్కపల్లి చిట్టిబాబు, గంగిశెట్టి దొరబాబు, కొత్తపల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ట్రస్ట్ కు టేబుల్స్, కుర్చీలు బహూకరణ



**ఆలమూరు పెన్ పవర్,అక్టోబర్ 10:**మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ అన్నపూర్ణ అన్నదానం ట్రస్ట్ కు దాతలు రూ.60 వేల విలువ గల టేబుల్స్, కుర్చీలు బహూకరించారు. అన్నపూర్ణ ట్రస్టు ద్వారా జరుగుతున్న అన్నదానంలో కుర్చీలు టేబుల్స్ లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి ఆలమూరుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి కృష్ణమూర్తి 20 టేబుల్స్ వంటిపల్లి మిషిత కృష్ణ, మిహిరాకృష్ణలు 60 కుర్చీలు సమకూర్చి శుక్రవారం ఆలయ ట్రస్ట్ కు కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ వ్యాపారవేత్త వంటిపల్లి పాపారావు, విశాలాక్షి దంపతులు, వీరి కుమార్డు వంటిపల్లి మురళీకృష్ణ లు అందజేశారు. అన్నదాన ట్రస్ట్ కు టేబుల్స్ కుర్చీలు బహూకరించిన సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వంటిపల్లి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పాపారావు విశాలాక్షి దంపతులను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు అంగర వేణుగోపాల ఆచార్యులు, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వంటిపల్లి సతీష్ కుమార్, ఆలయ నిర్వాహ కమిటీ సభ్యులు చీపురుపల్లి గణేష్,గంగుల రామ్ కుమార్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శి ఆలోచన అభినందనీయం



**ఏలూరు అక్టోబర్ 10 పెన్ పవర్ :** వైకాపా ప్రభుత్వ హయాంలో ఆలోచనపరుల కార్యకలాపాలు కార్యరూపం దాల్చలేదు.కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గ్రామపంచాయతీ సిబ్బంది ఆలోచనలు కార్యరూపం దాలుస్తున్నాయి. కొత్తూరు గ్రామ కార్యదర్శి గ్రామంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామ పంచాయితీలో వీధులకు నామ చిరునామాలు తెలిపే నామఫలకాలు ఏర్పాటు చేసి చేశారు దీంతో వీధిలో చిరునామాలు తెలుసుకోవడం సలభతరమైందని, దెందులూరు నియోజకవర్గంలో ఏ మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలు ఇటువంటి ఆలోచన చేయలేదని, వీధుల చిరునామాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల పోస్టల్ ఉత్తరాల బట్వాడా,ఆన్లైన్ మార్కెటింగ్, గ్రామంలో జరిగే శుభ కార్యక్రమాలు,రవాణా వాహన దారులు,ఇతర ప్రాంతాల నుండి గ్రామానికి వచ్చే వారు కార్యదర్శి వేంకటేశ్వర రావు చర్యను అభినందిస్తున్నారు. నగరాలు పట్టణాలు లో మాత్రమే అక్కడక్కడ ఇటువంటి బోర్డులు కనిపిస్తాయని గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇటువంటి చర్యలు దెందులూరు నియోజకవర్గంలో అన్ని గ్రామ పంచాయతీలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# చెండా ఏలీయా సంస్కరణ సభను జయప్రదం చేయాలి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 10:**ఈ నెల 12 వ తేదీనపాడేరులో జరుగుతున్న కీర్తిశేషులు డాక్టర్ చెండా ఏలీయా యొక్క సంస్కరణ సభను జయప్రదం చెయ్యాలని అఖిలపక్ష నాయకులు కోరారు, శుక్రవారం చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండల లో విస్తృత ప్రచారం చేశారు.అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి సంస్కరణ సభను విజయవంతం చెయ్యాలనీ ఆదివాసుల ఐక్యతను చాటాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆదివాసీ అఖిలపక్ష నేతలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శవంతమైన పాలకుడు చంద్రబాబు- ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట,పెన్ పవర్,అక్టోబర్ 10:** దేశానికే ఆదర్శవంతమైన పాలకుడు చంద్రబాబు నాయుడని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రశంసించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 15 సంవత్సరాల ముఖ్యమంత్రిత్వ ఘనత సాధించిన సందర్భంగా వాడపాలెం కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.తెలుగువారి చరిత్రలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన అరుదైన నాయకుడు చంద్రబాబు నాయుడని ఆయన అన్నారు. అభివృద్ధి, సంస్కరణల పట్ల దశాబ్దాల క్రితమే ప్రారంభించిన విజన్ ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకమైందని పేర్కొన్నారు. పట్టిసీమ ప్రాజెక్ట్ ద్వారా నదీ అనుసంధానం, డ్రిప్ ఇరిగేషన్ ప్రోత్సాహం, గ్రామీణ రహదారులు, ఇంటింటికీ మరుగుదొడ్లు, విద్యుత్ సంస్కరణలు, డ్వాక్రా సంఘాల ద్వారా మహిళా శక్తీకరణ వంటి పథకాలతో ప్రజా జీవన ప్రమాణాలు పెంచారని తెలిపారు.

“నేడు చంద్రబాబు ఆలోచనలు రేపటి దేశం ఆలోచనలుగా మారాయి. ఆయన దీక్ష, దూరదృష్టి తెలుగు ప్రజలకు మార్గదర్శకం” అని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.



**ఏలూరు అక్టోబర్ 10 పెన్ పవర్ :** ఏలూరు నియోజకవర్గంలోశరవేగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రణాళికలు అమలు చేస్తున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ప్రణాళికలు అమలయ్యేందుకు అవసరమైన చర్యలను కూటమి ప్రభుత్వాధినేతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని బడేటి చంటి స్పష్టం చేశారు. ఇదేక్రమంలో నియోజకవర్గంలో అర్హులకే సామాజిక పెన్షన్లు పారదర్శకంగా అందజేస్తున్నామన్నారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజలకు అందుబాటులో ఉన్న ఆయన, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజల్ని ఆప్యాయంగా పలకరించారు. అలాగే వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని, సత్వర పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ ఒకపక్క అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎక్కడా అలసత్వం లేకుండా పటిష్ట చర్యలు చేపడుతూనే, ఇంకోపక్క ప్రజాసమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని సన్నిధిలో ఎస్బిఐ చైర్మన్ శ్రీనివాసులు





**దేవస్థానానికి 32 సీట్ల బస్సు అందజేత**

**అన్నవరం, పెన్ పవర్, అక్టోబర్ 10 :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం సత్యదేవుని సన్నిధికి శుక్రవారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జిల్లా అధికారులు, రీజనల్ అధికారులు, స్థానిక అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు, అన్నవరం కొండపైకి స్వామివారి దర్శనార్థం విచ్చేసిన ఎస్బిఐ చైర్మన్ కు దేవస్థానం చైర్మన్ రోహిత్, ఈవో సుబ్బారావు, ఆలయ ప్రధాన అర్చకులు కోట సుబ్రహ్మణ్య శర్మ తదితరులు ఆలయ సంప్రదాయం ప్రకారం మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు గొల్లపల్లి సుబ్రహ్మణ్య ఘనాపాటి, చిట్టి శివ, గంగ తదితరులు ఆశీర్వచనములు అందించగా స్వామివారి ప్రసాదాన్ని చిత్రపటాన్ని అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా కొండ పైకి స్వామివారి దర్శనార్థమై వచ్చే భక్తుల సౌకర్యార్థం 32 సీట్ల సామర్థ్యం కలిగిన బస్సును దేవస్థానానికి బహూకరించారు. స్వామివారి సేవలో తరించే భక్తుల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరఫున సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడు ముందుంటామని చైర్మన్ శ్రీనివాసులు శెట్టి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎస్బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ పటేల్, జనరల్ మేనేజర్ హేమంత్ కుమార్, రాజమండ్రి డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# మీడియాతో మాట్లాడిన మన్యం రచయిత నూనె రమేష్,



**వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.10:**అందరి జీవితాలు పోరాటాలే అందరి జీవితాలు సుఖ దుఃఖాల సమహారాలే ఆశలకి అసలుకి మధ్య నలిగే ప్రాణాలే నా కుటుంబం,నాపిల్లలు,నా జీవితం అను కుంటూ ముందుకు పోయేస్వార్థ మనుషులమే అందర మని మన్యం రచయిత నూనె రమేష్, స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మీడియా ప్రతినిధితో కొన్ని విషయాలుసహజంగా చాలా మందిలో ఉండే ఆలోచన లు.ఎవడు ఏడిస్తే నాకేంటి ఎవడు నవ్వితే నాకేంటి ఎవ డు చస్తే నాకేంటి ఎవడు బ్రతికితే నాకేంటి ఎవడు బాగుపడితే నాకేంటి ఎవడు ఎదిగితే నాకేంటి ఎవడు కృంగిపోతే నాకేంటి ఎవడు ఏమైపోతే నాకేంటి, నేను బాగుంటే చాలు అన్నట్టు ఉంటాయని కానీ ఈ మన్యం రచయిత నూనె రమేష్, అందుకు భిన్నమైన ఆదర్శాలు కలిగిన అద్భుతమైన వ్యక్తిత్వం కలిగిన సోషల్ వర్కర్ అనే చెప్పాలి.ఒక ప్రయివేట్ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు.నాకెందుకలే అని ఉండే నైజం కాదు ఆయనది ఏదో సామాజిక మార్పుకోసం సామాజిక న్యాయం కోసం, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం,ప్రతీ ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కలు నాటి వాటిని సమాజానికి తోడ్పడాలనేదే ఆయన సంకల్పం. మార్పు కోసం సోషల్ మీడియాలో అనేక ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు మన్యం రచయిత నూనె రమేష్,నాకంటే ఎవరు బాగుండొద్దు నాకంటే ఎవరుబాగుపడొద్దు అనే ఆలోచన కాకుండా కష్టంలో ఉన్నోడికి తోచిన సహాయం సంతోషంలో ఉన్నోడికి మరింత సంతోషం

బాధలోఉన్నోడికి చిన్న ఓదార్పు గెలిచినవాడికి చిరుఅభినందన ఓడినవాడికి చిన్న భరోసా ఇచ్చి మనిషిగుణాన్ని మానవత్వాన్ని మనిషి తనాన్ని,మంచి తనాన్ని పదిమందికి పంచే గొప్ప వ్యక్తిత్వం కలిగిన రచయిత రమేష్,ఏమార్గం ద్వారా ప్రజలకు సేవచేసే భాగ్యంకోసమో అందుకు కష్టమైనా ఇష్టంగాచేయడం మార్పుకోసం చేసే ప్రయత్నంలో ఇది ఒక భాగమే బ్రతికించే ప్రయత్నం చేద్దాం మేడలు,మిద్దెలు,పూరి గుడిసెలు అన్నీ సమానం అయ్యేది మట్టిలోనే

మట్టిమనని సమానంచేసేలోపే మనిషి మనిషిగా!తోటి మనుషులు అందరూ సమానంగా సామరస్యంగా బ్రతికే ప్రయత్నం చేద్దామని మన్యం రచయిత నూనె రమేష్,చేయని ప్రయత్నం లేదు.ఎన్నో సన్మానాలు, మరెన్నో అవార్డులు,ఐనా సంతోషం లేదు.ఆయన ఆశయాలను మార్పు కోసమేనని చెట్లను పెంచాలనే సంకల్పం,ప్లాస్టిక్ రహిత సమాజం ఆయన కోరుకునే ముఖ్యమైన అంశాలు.ఈ సందర్భంగా చెప్పారు.(మళ్ళీ ఆయన ఆశయాలతో కలుద్దాం)

# తెలుగుదేశం పార్టీ తీరును ఎండగట్టిన వైసిపి



**గాజువాక: పెన్ పవర్, అక్టోబర్ 10**

ప్రభుత్వం నిర్మించిన వైద్య కళాశాలలు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం అన్యాయం పలువురు మేధావులు రాజకీయవేత్తలు విపక్ష పార్టీలు వ్యాఖ్యానిస్తున్నారు. గాజువాక నియోజక వర్గం పరిశీలకులు తైనాల విజయ కుమార్.. గాజువాక వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో.

మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి విశాఖ టూర్ విజయ వంతం కావడంతో అంతర్మాదనం తెలుగుదేశం పార్టీలో మొదలైంది అన్నారు.

ఎయిర్ పోర్ట్ నుండి నర్సీపట్నం వరకు మార్గ మధ్యలో వై ఎస్ జగన్ కు నీరజనాలు పట్టిన ప్రజలు ఆనందం వ్యక్తం చేసిన వైసిపి కేడర్.

వై సి పి అధికారంలో 17 కళాశాలలకు అనుమతులు రాగా 7 కళాశాలలు పూర్తి అయ్యాయని,టీడీపీ ప్రభుత్వం వైద్య కళాశాలలు నిర్మాణం జరగలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు విమర్శించారు.

స్పీకర్ అయ్యన్న పాత్రుడు మెడికల్ కళాశాల నిర్మించలేదని ఛాలెంజ్ చేసినందుకు, మాకవర పాలెం వచ్చి మెడికల్ కళాశాల ను దానికి సంబందించిన జీవో కాపీని చూపించిన వై ఎస్ జగన్ దిక్కుతోచని స్థితిలో మిన్నకుండిపోయిన టిడిపి శ్రేణులు.

గత ప్రభుత్వంలో స్టీల్ ప్లాంట్ కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలిపిన వై సి పి ప్రభుత్వం అన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దిక్షా శిభిరాన్ని తొలగించిన కూటమి ప్రభుత్వం మిన్న కుండటం గమనార్హం అన్నారు.

ఉద్యోగులను బయ భ్రాంతులకు గురిచేస్తున్న స్టీల్ యాజమాన్యం పై చర్యలు లేవా అని ఎద్దేవా చేశారు.ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే ఎం పి లు చోద్యం చూస్తున్నారని దుయ్యబట్టారు

సమావేశం లో పాల్గొన్న గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, పరదేశీ, పల్లా చిన తల్లి, పూర్ణనంద శర్మ,నాయకులు, అభిమానులు... పాల్గొన్నారు.

# చెముడులంకలో భారీ అన్న సమారాధన




**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 10:**మండలంలోని చెముడులంకలో విజయదశమి వేడుకలలో భాగంగా శుక్రవారం భారీ అన్న సమారాధన చోటు చేసుకుంది. ముందుగా ఈ అన్న సమారాధన కార్యక్రమాన్ని సొసైటీ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం లు హాజరై ప్రారంభించారు. అలాగే గ్రామ పరిధి కాకుండా, చుట్టుప్రక్కల వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన యాత్రికులకు కమిటీ ఆధ్వర్యంలో విందు భోజనాన్ని తలపించేలా అన్ని ఏర్పాట్లు చేసి అన్న సమారాధన ఘనంగా చేశారు. ఇందుకు సుమారు 10,000 మంది వరకు ఈ అన్న సమారాధనకు విచ్చేసారని ఎవరికీ లేదనకుండా అన్ని ఐటమ్స్ తో వడ్డన జరిగినట్లు కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి సత్యానందం, కొత్తపల్లి రాంబాబు, గుండుమల్ల రాంబాబు, సిరంగుల సతీష్, అడబాల వీర్రాజు, రాయుడు వెంకటేష్, నాగిరెడ్డి రామకృష్ణ, ఉంగరాల బాబులు, లంకలపల్లి ఆంజనేయులు, తమ్మన సూర్యచంద్రం, మద్దూరి సతీష్, నాగిరెడ్డి శ్రీరామ్, పాలూరి వీరన్న, తమ్మన రామకృష్ణ, తమ్మన ఏసు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళపై ఇంత కక్షసాధింపు తగునా

- ఒక దళిత మహిళలకు ఇదేనా చేసే న్యాయం
- బతుకు దేరువు కోల్పోవడంతో మీడియా ముందుకు





**వి.ఆర్.పురంపెన్.పవర్.అక్టోబర్.10:**దళిత మహిళపై ఇంత కక్షసాధింపు తగునా అంటూ ఉంగుటూరుఅలివేలు మీడియాముందు ఆవేదన వ్యక్తం చేశారు.డైనేజీ,కుఅడ్డంగా ఉంటే తీసివేశానని,గురువారం కనీసం నోటీస్ కూడా ఇవ్వాకుండాకూల్చారని,ఆరోపించా రు.మాకోడలికి ఆరోగ్యం బాగాలేకుంటే వైద్యశాల వెళ్లానని నేనుఊరులో లేని,సమయంలో నా చిన్న దుకాణాన్ని కూల్చడం వెనుక అంతర్యం ఏమిటి?అంటూ ఆ కుటుం బసభ్యులు బోరున విలపిస్తున్నారు.ఆర్.అండ్.బి.మెయి న్ రహదారికాదు కనీసం జిల్లా పరిషత్ రహదారికూడా కాదు.ట్రాఫిక్ సమస్యల లేవు.వాహనాల రద్దీలేదు.ఎందు కు కూల్చారో అర్ధం కావడం లేదని,వాపోయారు.ఎందుకు ఆచిన్నదుకాణందళిత మహిళ పైఎందుకు అంతకక్ష సా ధింపు చర్యలు చేపట్టారని,సంబదిత అధికారులు,ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వం పెద్దలు మంత్రులు,ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్పందించాలని,ఒక దళిత మహిళలకు జరిగిన అన్యాయంపై స్పందించాలని,కోరారు.ఫ్రీజ్ కొన్ని సామాన్లుపడి ఉన్నాయని.ఆమెకుకూడా కొద్దిగా అవకాశం ఇచ్చి ఉంటే బాగుండునని,అక్కడ కొందరుఅభిప్రాయం వ్యక్తం చేశారు.బతుకుదేరువు కోల్పోవడంతో ఆమెఆవేద న వ్యక్తంచేశారు.

# మాత శిశు ఆరోగ్య పరిరక్షణ ముఖ్యం



**గంగవరం, పెన్ పవర్ ,అక్టోబర్ 10:**మాతా శిశువుల ఆరోగ్య పరిరక్షణ ముఖ్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ సీత అన్నారు. ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ్ మహా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలములోని సూరంపాలెం అంగన్వాడి కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సూపర్వైజర్ సీత మాట్లాడుతూ పురుషుల భాగస్వామ్యంతో గర్భిణీలు బాలింతల గృహ సందర్శన వారు తీసుకునే పోషకాహారం పరిసరశుభ్రతపై అవగాహన కల్పించారు. గర్భవతులు, బాలింతలు ,పిల్లల ఆరోగ్యంగా ఉండాలన్నారు. సున్నా నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లల బరువు ఎత్తు వయసు తగ్గట్టుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది వీరరాఘవమ్మ ,బుల్లియమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాకినాడలో 12 నుంచి 19 వరకు కోకనాడ షాపింగ్ సంబరాలు



సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌లో అవగాహన



**కాకినాడ, పెన్ పవర్,అక్టోబర్ 10:**కాకినాడ జిల్లాలో ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ ధరలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రత్యేక షాపింగ్ సంబరాలు ఈ నెల 12 నుంచి 19 వరకు నిర్వహించబడుతున్నాయి. జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ కార్యక్రమాన్ని విశదీకరించారు. ఈ షాపింగ్ సంబరాలు కాకినాడ పట్టణంలోని పైడా చలమయ్య కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 9 గంటల వరకు జరుగుతాయని, జిల్లాలోని అన్ని వ్యాపార సంస్థలు తమ ఉత్పత్తుల ఎగ్జిబిషన్, అమ్మకాలను నిర్వహిస్తాయని ఆయన తెలిపారు. ఇందులో హెూమ్ అప్లయన్స్, స్పోర్ట్స్ ఎక్విప్మెంట్, మెట్రాస్, బుక్స్ , స్టేషనరీ, హెూటల్స్, సోలార్ ప్యానెల్స్, హెల్త్/లైఫ్ ఇన్సూరెన్స్, ఫార్మింగ్ ఎక్విప్మెంట్, కెమిస్ట్ డ్రగ్గిస్ట్, మ్యాన్యుఫాక్చర్స్ అసోసియేషన్స్ పాల్గొంటారు. సంబరాలను సక్రమంగా నిర్వహించేందుకు పోలీస్, అగ్నిమాపక, విద్యుత్, వైద్య, పారిశుద్ధ్య శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేస్తారు. జిల్లా అధికారులు కూడా కుటుంబ సమేతంగా ప్రజలు పాల్గొనేటట్లుగా అవగాహన కార్యక్రమాలను చేపడతారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకు, వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్యవటంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై కూటమి నాయకుల అవగాహన కార్యక్రమం






**కాజులూరు పెన్ పవర్,అక్టోబర్10:**కాజులూరు మండల పరిధిలోని ఆర్యభట్టం గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని చందాల ఆదినారాయణ, కోట తాతబ్బాయి నేతృత్వంలో నిర్వహించి గ్రామ స్తులకు జీఎస్టీ కొత్త సంస్కరణల లాభాలపై వివరించారు. సొసైటీ అధ్యక్షులు కోట తాతబ్బాయి మాట్లాడుతూ, నిత్యవసర వస్తువులపై జీఎస్టీ స్లాబ్ తగ్గింపు వల్ల రేట్లు తగ్గి సామాన్య ప్రజలకు లాభం కలుగుతుందని చెప్పారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు ఆర్యవటం గ్రామంలో టిడిపి నాయకులు ఈ అవగాహన కార్యక్రమాన్నిపునఃప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పెంకే అప్పారావు, కురిపూడి దొరబాబు, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు. గ్రామస్తులు బ్రోచర్లను అందుకొని, మై టిడిపి యాప్‌లో వాటిని అప్లోడ్ చేసుకోవడం ద్వారా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ లాభాలను సమగ్రంగా తెలుసు కోవడానికి అవకాశముందని వివరించారు.

## జీఎస్టీ తగ్గింపు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు - కూటమి నాయకులు



**కొత్తపేట,పెన్ పవర్, అక్టోబర్ 10:**జీఎస్టీ తగ్గింపును ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి, కూటమి నాయకులు కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల మేలు కోసం ఆదాయం తగ్గించినా జీఎస్టీ తగ్గింపును అమలు చేసిందని, కానీ కొన్ని కంపెనీలు దానిని స్వలాభాలుగా మలచుకుంటున్నాయని వారు తెలిపారు.

ఎమ్మార్పీ ధరలను పెంచే ఆలోచనలో కొన్ని వ్యాపార వర్గాలు ఉన్నాయని, ఇది ప్రభుత్వ ఉద్దేశాన్ని దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు. పాత స్టాక్ అమ్మకాల్లో సడలింపు పేరుతో నిత్యావసర వస్తువులపై తగ్గింపులు అమల్లోకి రాకపోవడం ప్రజలకు నష్టం కలిగిస్తోందని తెలిపారు. ప్రజల మేలు దృష్ట్యా జీఎస్టీ తగ్గింపును పూర్తిస్థాయిలో అమలు చేయాలని, పారదర్శకతతో వ్యవహరించాలని వ్యాపార వర్గాలకు విజ్ఞప్తి చేశారు.

కంపెనీల కొత్త మోసం పద్ధతి: కొన్ని కంపెనీలు ధర పెంచకుండా వస్తువు బరువును తగ్గించి వినియోగదారులను మోసం చేస్తున్నాయని నాయకులు తెలిపారు. ఒక లీటర్ ఆయిల్ బదులు 850 గ్రాముల ప్యాకెట్లు, 100 గ్రాముల సబ్బు బదులు 90 గ్రాములుగా విక్రయించడం వంటి తప్పుడు తూనికలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.

వస్తువుల తూనికలకు ఖచ్చితమైన ప్రమాణం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల హక్కులను రక్షించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో గుబ్బల మూర్తి, చోడపనీడి భాస్కరరావు, దేవపాటి వెంకటేశ్వరరావు, దూనబోయిన ప్రదీప్, బయ్యే రాంబాబు, మహ్మద్ మీరాన్ షరీఫ్, కొప్పిశెట్టి సత్తిబాబు, కొత్తపల్లి వెంకటరమణ, దూనబోయిన నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పనికిరాని మొక్కలు తొలగించరూ



**ఏలూరు అక్టోబర్ 10 పెన్ పవర్ :** పెదపాడు మండలం కొత్తూరు పంచాయతీలోని పలు వీధులలో రహదారుల వెంబడి పనికిరాని మొక్కలు పెరిగిపోవడంతో రాకపోకలకు, ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు కొన్ని నెలలుగా వీటిని తొలగించకపోవడంతో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి దోమలు,విష పురుగులు సంచరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సిబ్బందికి తెలియజేసి పనికిరాని మొక్కలను తొలగిస్తామని పంచాయతీ కార్యదర్శి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు చెప్పారు.

## కుందూరులో పొలం బడి కార్యక్రమం.



**కె గంగవరం పెన్ పవర్ అక్టోబర్ 10:**కే గంగవరం మండలం కుందూరు గ్రామంలో శుక్రవారం మంచి వ్యవసాయ పద్ధతులపై పొలం బడి కార్యక్రమంను మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆకు ముడత పురుగు యొక్క జీవిత చక్రం, దాని ప్రభావం, నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆకు ముడత పురుగు ఆకులను గొట్టాలుగా చుట్టుకుని లోపల పత్రహరితాలను గోకీ తినడం వల్ల ఆకులు తెల్లబడతాయని, ఫలితంగా దిగుబడి తగ్గుతుందని వివరించారు. పురుగు నివారణ చర్యలలో భాగంగా, గట్లపై ఉన్న తాడును లేదా ముళ్ళకంపను లాగడం ద్వారా లార్వా నేలపై పడతాయని, ఆపై నీటిని బయటకు వదిలేయాలని సూచించారు. అదనంగా, కార్టాప్ హైడ్రోక్లోరైడ్‌ను ఎకరానికి 8 కేజీల చొప్పున చల్లడం ద్వారా సమర్థవంతమైన నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ పంపన నాగమణి, సొసైటీ చైర్మన్ జగతా రమణ, కూటమి నాయకులు నాయుడు, కొరిపల్ల సురేష్, విఏఏ రేవతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాను పూర్తిస్థాయిలో నిర్మూలించాలి





- జిల్లా కలెక్టర్ షణ్మోహన్
- అధికారుల సమన్వయంతో 136 గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు
- కఠిన చర్యలకు కలెక్టర్, ఎస్పీ హెచ్చరిక

**కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 10:**జిల్లాలో నాటు సారాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాలులో జిల్లా ఎస్పీ బిందు మాధవ్, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, ట్రైనీ కలెక్టర్ మనీషా, ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రేణుకతో కలిసి కలెక్టర్ షణ్మోహన్ సగిలి "నవోదయం - నాటు సారా నిర్మూలన" పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ, "రాష్ట్రాన్ని సారారహితంగా మార్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. నాటు సారా తయారీ, విక్రయాలతో జీవనం సాగించే వారు వెంటనే ఆపనులు మానుకోవాలని సూచించారు. "నవోదయం 2.0" కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. నాటు సారా తయారీ, రవాణా, నిల్వ లేదా విక్రయం కొనసాగించే వారిపై ఇకపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా నాటు సారా తయారు చేసినా, రవాణా చేసినా లేదా విక్రయించినా, వెంటనే 14405 టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా సారాయి తయారీకి ఉపయోగించే ముడిపదార్థాలు ౹ ముఖ్యంగా నల్ల బెల్లం ౹ అమ్మే వ్యాపారులపై కూడా నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ, "పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్ శాఖల సమన్వయంతో జిల్లాలో గుర్తించిన 136 గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అధికారులు గ్రామాలకు వెళ్తే తప్పనిసరిగా సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలి" అని ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రేణుక మాట్లాడుతూ, కాకినాడ జిల్లాలోని ఏడు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 136 నాటు సారా తయారీ గ్రామాలను గుర్తించామని తెలిపారు. ఆ గ్రామాల్లో నాటు సారా తయారు చేసే కుటుంబాలకు అవగాహన కల్పించడంతో పాటు వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతోందని వివరించారు. నల్ల బెల్లం అమ్మే వ్యాపారులకు నిషేధం విధించి, ఎవరైనా ఉల్లంఘించినట్లయితే వారి లైసెన్సులు రద్దు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా జెడ్పీ సీఈఓ వీవీవీఎస్ లక్ష్మణరావు, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం. కృష్ణకుమారి, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు భూమికి భూమి అప్పగింతకు చర్యలు





### సబ్ కలెక్టర్ శుభం నౌక్వాల్

**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 10 :** పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన కొండ మొదలు గిరిజనులకు ల్యాండ్ టు ల్యాండ్ ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నౌక్వాల్ పేర్కొన్నారు. శుక్రవారం గంగవరం మండలం కొండమొదలు గిరిజనులకు సంబంధించిన నేల ధోననేలపాడు ఆర్ అండ్ ఆర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో దేవీపట్నం మండలం కొండ మొదలు పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులతో సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నౌక్వాల్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన కొండమొదలు గిరిజనులకు ల్యాండ్ టు ల్యాండ్ ఏర్పాటు చేయుటకు సుమారు 160 ఎకరాలు భూమిని ముందుగా గుర్తించడం జరిగిందని ఈ గుర్తించిన భూమిని బాధితులకు వ్యవసాయానికి అనువుగా ఉండే విధంగా జంగిల్ క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం అర్హులైన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా ల్యాండ్ టు ల్యాండ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ శ్రీనివాసరావు, పిఏఓ ఎల్ రాంబాబు, ఉపాధి హామీ పథకం ఏపీవో ప్రకాష్, కొండ మొదలు పంచాయతీ సర్పంచ్ వేట్ల. విజయ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా పదిమందికి కంటి వైద్య శస్త్ర చికిత్సలు.

ఉచిత కంటి వైద్యశాస్త్ర చికిత్సలు. నిర్వహించిన నైస్ స్వచ్ఛంద సంస్థ మరియు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్.




**పెన్ పవర్,అక్టోబర్ 10:**నైస్ ఫౌండేషన్ మరియు ఎల్.వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సంయుక్తంగా అక్టోబర్ 4 శనివారంన ఉచిత కంటి కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో 41 మందికి శస్త్ర చికిత్స అవసరమని గుర్తించి తొలివిడతగా పదిమందికి విజయవంతంగా ఉచిత కంటి శస్త్ర చికిత్స పూర్తి చేశారు. నైస్ స్వచ్ఛంద సంస్థ పి ఓ జగన్నాథ్ రావు తెలిపారు ఉచిత కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న వారి కుటుంబ సభ్యులు నైస్ ఫౌండేషన్ కు మరియు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ కు కృతజ్ఞతలు తెలిపారు. నైస్ స్వచ్ఛంద సంస్థ మరియు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారు భవిష్యత్తులో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు అనేకం నిర్వహిస్తామని సేవింగ్ లైవ్ అనే. లక్ష్యంతో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని పిఓ జగన్నాథ్ రావు తెలిపారు.

# దీపావళి బాణాసంచా తయారీ, విక్రయంలో నిర్లక్ష్యానికి తావులేదు





**జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందు మాధవ్ హెచ్చరిక**

**కాకినాడ స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, అక్టోబర్ 10:**దీపావళి సందర్భంగా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి బాణాసంచా తయారీ, విక్రయాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ హెచ్చరించారు.శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సంయుక్త అధ్యక్షతన బాణాసంచా తయారీదారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు నేపథ్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.ఈ సందర్భంగా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, కాకినాడ జిల్లాలో దీపావళి పండుగ సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణాసంచా తయారీదారులు మరియు విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. "అన్ని అనుమతులు ఉన్నప్పటికీ ప్రమాదం జరిగితే బాణాసంచా యజమానిపైనే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం" అని స్పష్టం చేశారు.జిల్లాలో ప్రస్తుతం 29 బాణాసంచా తయారీ కేంద్రాలు, 11 నిల్వ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.వీటిలో భద్రతా ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాణాసంచా తయారీ కేంద్రాల్లో పనిచేసే ప్రతి కార్మికుడికి ప్రమాద భీమా తప్పనిసరిగా నమోదు చేయించాలి, ఉల్లి బాంబులు వంటి నిషేధిత బాణాసంచాలను తయారు చేయకూడదన్నారు.కలెక్టర్ పేర్కొంటూ, రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్, కార్మిక శాఖల సంయుక్త బృందాలు అన్ని తయారీ, విక్రయ కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తాయి అని తెలిపారు.భద్రతా ప్రమాణాలు లేని కేంద్రాలకు అనుమతులు రద్దు చేయబడతాయని చెప్పారు.జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ, "రాయవరం మండలంలో జరిగిన పేలుడులో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు । ఒక ప్రాణం విలువను మనం ఎప్పుడూ తక్కువగా అంచనా వేయకూడదు" అని అన్నారు. బాణాసంచా తయారీ కేంద్రాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు తప్పనిసరిగా అమర్చాలి, అలాగే కార్మికులకు అగ్నిమాపక సురక్షపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. "దీపావళి పండుగ (ఈ నెల 20) నాటికి జిల్లాలో ఎటువంటి ప్రమాద సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి" అని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు, కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లిబాబు, జిల్లా అగ్నిమాపక అధికారి పీవీఎస్. రాజేష్, సహాయ అగ్నిమాపక అధికారి వి. సుబ్బారావు, డీఎస్పీ సత్యనారాయణ, అన్ని మండలాల తహశీల్దార్లు, బాణాసంచా తయారీదారులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యం... ప్రజల హక్కు

- కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ.
- ఆవిష్కరించిన శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మరియు వైసీపీ మండల నాయకులు



**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 10:** మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ పాడేరు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులతో పాటు మండల నాయకులు పాల్గొని కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరించారు.
ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హాయంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మంచి వైద్యం అందించాలని మంచి మనసుతో 2019-24 మధ్య వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో నిర్మించిన కొత్త మెడికల్ కాలేజీలను ఈ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నిర్ణయానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ మండల స్థాయి నుండి గ్రామ స్థాయిలో రచ్చబండ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రజాభిప్రాయలు సేకరించి కోటి సంతకాలు సేకరణ చేసి నవంబర్ 12 తేదీన జిల్లా కేంద్రంలో బారి ర్యాలీతో వినతి పత్రాలు అందజేసి రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించి గవర్నర్ కి ఇచ్చే కార్యక్రమం చేస్తున్నారు కావున ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో పాడేరు మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు.జి మాడుగుల మండల పార్టీ అధ్యక్షులు నుర్మని మత్యకొండం నాయుడు, కొయ్యూరు మండల పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు, జి.కే వీధి మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, చింతపల్లి మండల ఉపాధ్యక్షుడు బెన్నిబాబు, రాష్ట్ర ఆర్టీఐ విభాగం అధ్యక్షుడు నీలపు సూరిబాబు, ఎంపీటీసీ లకే రామకృష్ణ పాత్రుడు దూసురు సన్యాసి రావు, కాదేలి సర్పంచ్ వనుగు బసవన్న దొరా, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# కాఫీ రైతుల రిలే నిరాహార దీక్షకు మద్దతు ప్రకటించిన ఎంపీపీ

- సంఘీభావం ప్రకటించిన సిపిఎం పార్టీ ఎంపీటీసీ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 10:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో పెదవలస-చాపరతిపాలెం గ్రామాల్లో జాతీయ రహదారి నిర్మాణం కారణంగా తమ కాఫీ తోటలు కోల్పోతున్న ఆదివాసీ గిరిజన రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 5వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు గూడెం కొత్త వీధి మండల ప్రజాప్రతినిధులు సంఘీభావం తెలిపారు.మండల ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ, "కాఫీ తోటలు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. ఇది అన్యాయం. బాధిత రైతులకు న్యాయం జరిగే వరకు దీక్ష కొనసాగుతుంది" అని అన్నారు. వైస్ ఎంపీపీ , ఎంపీటీసీ సీపీఎం నాయకుడు అప్రంగి బొజ్జిబాబు కూడా ఈ దీక్షకు మద్దతు ప్రకటించారు.వారు మాట్లాడుతూ, "రహదారి నిర్మాణం ఇరువైపులా ఉన్న కాఫీ తోటలను నాశనం చేసింది. దీని వల్ల జీవనాధారం కోల్పోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలి. ఇది సాధించేదాకా మా పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు.14వ తేదీన నిర్వహించనున్న మండల సర్వసభ్య సమావేశంలో ఈ అంశాన్ని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతామని తెలిపారు. నష్టపరిహారం చెల్లింపును వేగవంతం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.ప్రజాప్రతినిధుల ఈ సంఘీభావం కాఫీ రైతులకు మద్దతు మాత్రమే కాక, అధికార యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చే దిశగా కీలకంగా మారనుంది.

# రైతులను మోసగిస్తే దళారుల పై కఠిన చర్యలు తీసుకుంటాం.

- సంతలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటేశ్వరరావు పడాల్



**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్10**
అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం ఈ శనివారం సంతలో అరకు నియోజకవర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొరి లక్ష్మి, వైస్ చైర్మన్ జ్ఞాన్ ప్రకాష్ మరియు పాలక వర్గం సభ్యులు హుకుంపేట మార్కెట్ ను పరిశీలించనున్నారు.
మరియు మార్కెట్ లో రైతులకు కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకుంటారు. మార్కెట్ లోని తూనికల సమస్యలు,సంతలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగితెలుసుకుంటారు. కావున రైతులు ఈయొక్క సదావకాశాన్ని వినియోగించుకోవాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటేశ్వరరావు పడాల్ పిలుపునిచ్చారు.

# అరకు మార్కెట్ యార్డ్ పాలకవర్గ సమావేశం.



- బోరి లక్ష్మి చైర్మన్ ఆధ్వర్యంలో ఏర్పాటు.
- సమావేశంలో పాలుగున్న వైస్ చైర్మన్ కంబిడి జ్ఞానప్రకాష్.

**పెన్ పవర్ అరకు హుకుంపేట. అక్టోబర్ 10.** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు మార్కెట్ యార్డులో పాలకవర్గ సమావేశం బోరి లక్ష్మి చైర్మన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు సమావేశంలో వైస్ చైర్మన్ కంబిడి జ్ఞానప్రకాష్ మాట్లాడుతూ. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా కృషి చేస్తామని ఈ సమావేశంలో చైర్మన్ వైస్ చైర్మన్ అన్నారు. ఈ సమావేశంలో సభ్యులు. మాట్లాడుతూ మార్కెట్లలో త్రాగునీరు టాయిలెట్స్ గోడౌన్స్ మరియు సిసి రోడ్లు కూడా ఏర్పాటు చేయాలని చైర్మన్ బోరి లక్ష్మిను మరియు వైస్ చైర్మన్ కంబడి జ్ఞాన ప్రకాష్ ను కోరారు అయితే పలు సమస్యలపై పై అధికారులకు తెలియజేసి త్వరలోనే సభ్యులకు కోరినవి చేయడానికి కృషి చేస్తామని చైర్మన్ వైస్ చైర్మన్ అన్నారు. తదుపరి కించమండ వారపు సంతలో వైస్ చైర్మన్ కంబిడి జ్ఞాన ప్రకాష్ పర్యటన చేసి రైతులు పండించిన పంటలు క్యారెట్ క్యాబేజీ వేరుశనగ ధరలు సంతల్లో రైతుల్ని అడిగి తెలుసుకున్నారు రైతులు వైస్ చైర్మన్ జ్ఞాన ప్రకాష్ ను గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరాగా. తప్పకుండా ఈ సమస్యపై కృషి చేస్తామని వైస్ చైర్మన్ కంబిడి జ్ఞాన ప్రకాష్ అన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు వాసుదేవ్ కోటి బాబు సూర్య కళ నీలమ్మ ఎడాల చిట్టిబాబు మరియు రైతులు పాల్గొన్నారు.



# పిడుగుపాటుకు గురై చనిపోయిన పశువుల బాధితులకు నష్టపరిహారం అందించండి మహాప్రభూ !

- గ్రీవెన్స్ లో గౌరవ కలెక్టర్ దృష్టికి బాధితులు మొర
- మూల్ నివాసి సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్జ వై కుమార్
- గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ



**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 10:**గత కొంతకాలంగా ఆదివాసి ప్రాంతంలో ఎడతెరిపిలేని భారీ వర్షాల మూలంగా జిల్లాలో రోజు అనేక ప్రాంతంలో భారీ పిడుగులతో భారీ వర్షాలకు వందల సంఖ్యలో మూగజీవులు మృత్యువాత పడడం జరుగుతుంది. ఈనెల ఒకటో తేదీన పెదబయలు మండలం లక్ష్మి పేట పంచాయతీ కోడువలస గ్రామానికి చెందిన రైతు పశువులను మేపడం కోసం అడవికి తీసుకెళ్లడంతో ఉన్నట్టుండి ఆకస్మికంగా భారీ వర్షంతో పిడుగులు ఆ పశువులపై పడడంతో అక్కడికక్కడే 10 మంది రైతు లకు చెందిన సుమారు 20 తలల దుక్కి టేద్దులు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. దీంతో ఆ గ్రామానికి చెందిన రైతులు ఒక్కసారిగా ఆ పరిస్థితిని చూసి కన్నీరు మున్నేరు అయ్యారు , వీటిని అధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు వీటిని పరిశీలించి సుమారు 5 లక్షల వరకు ఆ గ్రామానికి చెందిన రైతులకు నష్టం వాటిల్లిందని అంచనా వేయడం జరిగింది. గతంలో కూడా ఇటువంటి సంఘటనలు పలుమార్లు జరిగినప్పటికీ ఆనాటి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్టపరిహారం అందించే కార్యక్రమం చేసి ఉన్నాము. గతంలో నాటి కలెక్టర్ రైతులకు విశాఖపట్నం గోశాలలో జీవిస్తున్న పశువులు తీసుకొచ్చినప్పటికీ ఈ వాతావరణం లో జీవించలేని పరిస్థితులలో రెండు లారీల ద్వారా తీసుకొచ్చిన వారం రోజుల్లోనే చనిపోయిన సందర్భాలు ఉన్నాయి, కావున కలెక్టర్ మంచి మనసుతో ఆలోచన చేసి రైతులకు గిరిజన ప్రాంతంలో పెరిగేటటువంటి ఆవులను మాత్రమే అందించే విధంగా చూడాలని బాధితులు, ప్రజా సంఘ నాయకులు గౌరవ కలెక్టర్ ని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కోడువలస గ్రామానికి చెందిన బాధిత రైతులు మరియు కొమ్మ బాలరాజు ,బత్తిరి నరేష్, రామన్న తదితరులు ఈ కార్యక్రమానికి హాజరవ్వడం జరిగింది.

# వైద్య కళాశాల ప్రైవేటీకరణ వద్దు. వైఎస్ఆర్ సీపీ నాయకులు.



**హుకుంపేట పెన్ పవర్ అక్టోబర్ 10 :** అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం అధ్యక్షులు పాంగి అనిల్ మరియు పంచాయతీ అధ్యక్షులు వండాలి నాగేశ్వరరావు.
వైద్యకలశాల ప్రైవేటీకరణ రద్దు చేయాలి ఈ కార్యక్రమం పై కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కొరకు రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు. పేద మధ్య ప్రజలు కు ఎంతో ఉపయోగకరంగా వైద్య సేవలు వైద్య విద్య చేకూర్చేందుకు గత ప్రభుత్వం మెడికల్ కాలేజ్లను తీసుకుని వచ్చిందని అయితే కూటమి ప్రభుత్వం దాన్ని ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేద మరియు మధ్య తరగతి తరగతులకు ఉచిత వైద్యం మరియు వైద్య విద్య అందరిని ద్రాక్షగా మిగిలిపోతుందని వైఎస్ఆర్సిపి నాయకులు అభిప్రాయపడ్డారు అంతేకాకుండా మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా మెడికల్ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వద్దు అనే కార్యక్రమం పై రచ్చబండ నిర్వహించి కోటి సంతకాలను సేకరించాలని నిర్ణయించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పంచాయతీ కమిటీ మరియు అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు

# కుట్టుమిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభించిన సి.ఎన్.సి.ట్రస్టు.




**అరకులోయ పెన్ పవర్ 10:**అల్లూరి జిల్లా అరకులోయ మండలం లోతేరు గ్రామపంచాయతీ మారుమూల ప్రాంతమైన ధనసనివలస గ్రామంలో సి ఎన్ సి ట్రస్టు ఆధ్వర్యంలో మహిళలకు శుక్రవారం బట్టలు పంపిణీ చేశారు. లోతేరు కొండవీదిలో దడదడవలస గ్రామములో స్త్రీలకు వారి స్వయం ఉపాధి కల్పన కొరకు కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభించారు. ట్రస్ట్ చైర్మన్ వరలక్ష్మి శ్రీనుబాబు సెక్రెటరీ కిల్లో. అప్పలస్వామి ట్రస్ట్ మెంబర్లు తెలగంజి.బికారి, అడారి. అజయ్ కుమార్ , మాదల. శ్రీనివాసరావు, కిల్లో సింహాద్రి సోమేలి. రాజేంద్రప్రసాద్ దూసరి కృష్ణ మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.కుట్టు మిషన్ ట్రైనింగ్ పూర్తి చేసిన మహిళలకు ట్రస్ట్ ద్వారా ట్రైనింగ్ సర్టిఫికెట్లు ఇప్పిస్తామని ట్రస్ట్ చైర్మన్ .వరలక్ష్మి శ్రీనుబాబు తెలిపారు. ఇటువంటి సేవ కార్యక్రమాలు సి ఎస్ ఎన్ సి ట్రస్టు ఆధ్వర్యంలో జరగడం గ్రామస్తులు ఎంతో ఆనందం వ్యక్తపరిచారు. లోతేరు పంచాయతీ ఇరగయి పంచాయితీలలో కొన్ని గ్రామాలను ఇదేవిధంగా కుట్టుమిషన్ సెంటర్లు ఓపెనింగ్ చేసి ప్రతి మహిళలకు ఉపాధి కల్పన కల్పించాలని సి.ఎస్.ఎన్ ట్రస్టు సభ్యులు శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com